10 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 74 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper




# నీవు మాకు రక్ష.. మేమంతా నీకు రక్ష సమ్మన్న..

అన్నా నీకు మేమున్నాం... సోదర ప్రేమతో కన్నీటి ఆనంద భాష్పాల నడుమ రాఖీ వేడుకలు...

చిలువేరు సమ్మన్న కు కేసముద్రం మండల ఆడబిడ్డల "రక్షా".. బంధన్ ..

500 మంది మహిళలు రాకీలు కట్టి చిలువేరు కు ఆశీర్వాదం...







**కేసముద్రం వెలుతురు ఆగస్ట్ 09:**
అక్కా, తమ్ముళ్ల అన్నా చెల్లెలు మధ్య ఆత్మీయ బంధానికి చిహ్నంగా నిర్వహించుకునే పండగ రక్షాబంధన్ రక్త సంబంధీకులు లేకున్నా.. మన కోసం అండగా నిలిచే ఆప్తుల్ని సమాజం అందిస్తుంది. అలాంటి వారికి రాఖీ కట్టి సోదర భావాన్ని పెంపొదించుకోవడానికి రాఖీ పౌర్ణమి మంచి సందర్భం. సోదరుడంటే తోడ బుట్టిన వాడే కానక్కర్లేదు..చెల్లెమ్మా.. నేనున్నానంటూ రక్షగా నిలిచేప్రతి ఒక్కరూ సోదర సమానులే. అందుకే వారిఅనుబంధానికి ప్రతీకగా శ్రావణమాసంలో పౌర్ణమి నాడు రక్షాబంధన్ (రాఖీ) పండగ ను జరుపుకుంటారు. అటువంటీ రక్షా బంధన్ వేడుక కి నిజమైన అర్థం చెప్పారు.కేసముద్రం మండల మహిళా సోదరిమనులు.. నేను అనాధ ను నాకు ఎవరు లేరు అనే సందర్భములో మేము వున్నాం అన్న నీకు అంటూ,రక్షా బంధన్ తో ఆ అన్న కి రక్ష గా నిలబడి నిజమైన తోబుట్టువులు కూడా చూపని ప్రేమను ఆదరణ ను చూపారు.



## కేసముద్రం మండల మహిళా మణులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ సమ్మన్నకు "రక్షా"..బంధన్'..

సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ కేసముద్రం మండలంలో ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకు లా ఆడపడుచులకి అన్న లా ఏ కష్టం వచ్చిన రెక్కలు కట్టుకొని వాలిపోయి వారికి అండగా నిలిచి నేను ఉన్నాను అంటూ ధైర్యం నింపుతారు. అలాంటి అన్న కష్టాల్లో మేము ఉండలేమా అని "రక్ష" బంధన్ కట్టి మరింత సోదర బంధాన్ని ఇచ్చి ఆనంద భాష్పాలు నింపారు..కేసముద్రం మండల కేంద్రంలో రక్షా బంధన్ వేడుకల్లో చిలువేరు సమ్మయ్య గౌడ్ కి మండలం లోని వివిధ గ్రామాల నుంచి సుమారు 500 మంది మహిళలు రాకీ లు కట్టి నీవు మాకు రక్షా నేను మీకు రక్షా అంటూ బాష్యం చెప్పారు..వారి ప్రేమ అనురాగలకి మాటలు రాక చిలువేరు కన్నీటి పర్యంతమై నా జన్మంతా మీకు రుణపడి ఉంటానని అండగా నిలబడుతున్న ఆడబిడ్డల











# తెలంగాణ సీఎంగా బీసీ వ్యక్తి

- రేవంత్ తో మంచి అనుబంధం ఉంది
- విభేధాలు అనేవి తప్పుడు వార్తలు
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
సీఎం రేవంత్ రెడ్డితో తనకు విభేదాలు ఉన్నాయని సోషల్ మీడియాలో కొందరు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆ ప్రచారంలో నిజం లేదని... అవన్నీ తప్పుడు వార్తలని చెప్పారు. రేవంత్ కు, తనకు మధ్య మంచి అనుబంధం ఉందని తెలిపారు. తమ మధ్య ఉన్న సత్సంబంధాల వల్లే బీసీ రిజర్వేషన్లపై పోరాటం చేయగలిగామని చెప్పారు. బీజేపీ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ ల మౌనం బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

# సొంతూళ్లకు నగరవాసులు

- హైదరాబాద్-విజయవాడ ట్రాఫిక్ మాయం
- జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు
- కిలోమీటర్ల మేరా బారులు తీరిన వాహనాలు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
రాఖీ పౌర్ణమి పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు బయలుదేరడంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది. పండగ రద్దీ కారణంగా శనివారం ఉదయం నుంచే రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ నగర శివార్లలోని వనస్థలిపురం, భాగ్యలత, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతాల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఒక్కసారిగా వేల సంఖ్యలో వాహనాలు రోడ్లపైకి రావడంతో ప్రధాన రహదారితో పాటు సర్వీసు రోడ్లు కూడా వాహనాలతో నిండిపోయాయి. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులు తీరడంతో ట్రాఫిక్ నెమ్మదిగా కదులుతోంది. మరోవైపు, ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద కూడా ఇదే తరహా పరిస్థితి నెలకొంది. పండగ రద్దీ కారణంగా ఇక్కడ ట్రాఫిక్ దాదాపుగా స్తంభించిపోవడంతో, వాహనాలు ముందుకు కదలలేని దుస్థితి ఏర్పడింది. ఈ ఊహించని ట్రాఫిక్ జామ్ వల్ల గంటల తరబడి ప్రయాణం సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# గాజాను ఆక్రమించుకోం..

- హమాస్ నుంచి విముక్తి కల్పిస్తాం
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టత



**న్యూఢిల్లీ,ఆగస్ట్9( వెలుతురు):**
గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకునే ప్రతిపాదనకు ఇజ్రాయెల్ కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై స్వదేశీ నేతలతో పాటు వివిధ దేశాల నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, తమ ప్రణాళిక గురించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఎక్స్ వేదికగా నెతన్యాహు స్పందిస్తూ... "మేము గాజాను ఆక్రమించుకోవడం లేదు. హమాస్ నుంచి గాజాకు విముక్తి కల్పిస్తాం. గాజాలో సైనిక కార్యకలాపాలు జరగకుండా చేస్తాం. శాంతియుత పరిపాలన ఏర్పాటుకు మేము కట్టుబడి ఉన్నాం. పాలస్తీనా అథారిటీ కానీ, హమాస్ కానీ, ఏ ఇతర టెర్రరిస్ట్ సంస్థ కానీ ఆ ప్రాంతంలో ఉండదు. ఈ చర్య గాజాలో హమాస్ చెరలో బందీలుగా ఉన్న మా వారిని విడిపించుకోవడానికి ఉపయోగపడుతుంది. భవిష్యత్తులో గాజా నుంచి ఇజ్రాయెల్ కు ఎలాంటి ముప్పు లేకుండా చేస్తుంది" అని పేర్కొన్నారు.

# పోకిరీల బెండు తీస్తున్న షీటీమ్స్

**న్యూఢిల్లీ, ఆగస్టు9( వెలుతురు):**
ఆడాళ్ల జోలికి వస్తే తోలు తీస్తామంటున్నారు హైదరాబాద్ షీ టీమ్స్. నిత్యం పబ్లిక్ ప్లేసుల్లో మారు వేషాల్లో గస్తీ కాస్తూ ఆకతాయిలను అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా మహిళలను పబ్లిక్ ప్రదేశాల్లో వేధించిన 33 మందిని సైబరాబాద్ షీ టీమ్స్ అరెస్ట్ చేశాయి. ఆగస్టు 3 నుంచి 8వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్‌లో ఈ అరెస్టులు జరిగాయి. వివిధ సోర్సుల ద్వారా మహిళల నుంచి వచ్చిన 25 ఫిర్యాదులకు షీ టీమ్స్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాయి. అంతే కాకుండా, కాపురంలో విబేధాలతో సతమతం అవుతున్న 21 జంటలకు ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లలో కూర్చోబెట్టి మాట్లాడి, సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేశారు. జూలై నెలలో మాత్రమే షీ టీమ్స్ 49మందిని అరెస్ట్ చేశారు. 48 పెట్టి కేసులు నమోదు చేసి, అందరికీ కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళా బాధితుల నుంచి 30 ఫిర్యాదులు అందుకుని.. వాటిపై తక్షణ చర్యలు చేపట్టారు. మహిళలు, బాలికల భద్రత కోసం 64 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబరాబాద్ ఉమెన చిల్డ్రన్ సేఫ్టీ వింగ్‌లో 5 కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ 24 గంటలూ అప్రమత్తంగా ఉంటూ.. మహిళల భద్రత కోసం కట్టుబడి ఉన్నాయని అధికారులు వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా మహిళలు నిరభ్యంతరంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని.. కోరితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# త్వరలో కొత్త భవన నిర్మాణ నిబంధనలు

- అధ్యయనానికి కన్సల్టెన్సీ నియామకం
- మూడు నెలల్లో ప్రభుత్వానికి నివేదిక

**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
రాష్ట్రంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నిర్మాణ కార్యకలాపాలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త భవన నిర్మాణ నిబంధనలను రూపొందించేందుకు కసరత్తును ప్రారంభించింది. హెచ్‌ఎండీఏ కమిషనర్ ఛైర్మన్‌గా ఇప్పటికే ఏర్పాటైన కమిటీ ఓ కన్సల్టెన్సీని సెలక్ట్ చేసింది. మహారాష్ట్ర, ఢిల్లీ, పంజాబ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతోపాటు సింగపూర్, జర్మనీ లాంటి దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేయించాలని ఆదేశాలిచ్చింది. అక్కడి భవన నిబంధనలను పరిశీలించి మూడు నెలల్లో ప్రభుత్వానికి కన్సల్టెన్సీ రిపోర్ట్?ను ఇవ్వనుంది. ప్రస్తుతం 2012లో జారీ చేసిన జీ.వో.168 ఉత్తర్వులోని రూల్స్ అమల్లో ఉన్నాయి. వాటికి కాలానుగుణంగా ప్రభుత్వాలు పలు సవరణలు చేశాయి. వీటివల్ల లాభంతో పాటు సమస్యలూ ఉత్పన్నమవుతున్నాయని ప్రణాళిక విభాగం చెబుతోంది. అదే సమయంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ 2016లో నిర్మాణ అనుమతులకు కొత్త చట్టాలను కూడా తీసుకొచ్చింది. వాటిని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జీహెచ్ఎంసీ(గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్), హెచ్ఎండీఏ పరిధిలో ఇప్పటికే సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ, హుడా లాంటి పలు రకాల మాస్టర్‌ప్లాన్‌లు అమల్లో ఉన్నాయి. కొన్నిచోట్ల ఇళ్లకు, వ్యాపార కేంద్రాలకు కలిపి నిర్మాణ అనుమతులివ్వడం, ఇతర జోన్లకు ఆ నిబంధన వర్తించకపోవడం, హెచ్ఎండీఏ పరిధిలోని ఇళ్ల నిర్మాణంతో కలిపి లేఅవుట్‌కు జారీ చేస్తున్న అనుమతుల వల్ల ఎదురయ్యే సమస్యలకు కొత్త నిబంధనల్లో పరిష్కారం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. కన్సల్టెన్సీ నిపుణుల సిఫార్సుల ఆధారంగా ఏడాది చివరికి నిర్మాణ అనుమతులు–2025' అందుబాటులోకి వస్తాయని ప్రణాళిక విభాగం తెలిపింది. హైదరాబాద్? నగరానికి వచ్చే ముప్పై ఏళ్ల కాలానికి సంబంధించిన హెచ్?ఎండీఏ ఆధ్వర్యంలో మెగా మాస్టర్? ప్లాన్? సిద్ధమవ్వనుంది. ఇందులో భాగంగా కీలకమైన మూడు అంశాలపై హెచ్?ఎండీఏ దృష్టి సారించనుంది. కన్సల్టెన్సీల ఎంపిక కోసం ఈ నెలలోనే ఆసక్తి వ్యక్తీకరణ కోసం నోటిఫికేషన్?ను విడుదల చేయనున్నారు. ఈ మేరకు గ్లోబల్? స్థాయిలో పేరున్నటువంటి సంస్థలకు ఈ బాధ్యతలను అప్పగించనున్నారు. ఇప్పటికే మాస్టర్?ప్లాన్?లో ముఖ్యమైన కాంప్రహెన్సివ్? మొబిలిటీ ప్లాన్?(సీఎంపీ), ఎకనమిక్? డెవలప్?మెంట్? ప్లాన్?(ఎకనమిక్ డెవలప్?మెంట్ ప్లాన్), గ్రీన్? బ్లూ ఇన్?ఫ్రాస్ట్రక్చర్? ప్లాన్?(జీబీఈపీ)పై అధ్యయనాలు జరుగుతున్నాయి. త్వరలో ఇందుకు సంబంధించిన రిపోర్ట్?లు అందనున్నాయి. వీటి ఆధారంగానే ప్రధాన మెగా మాస్టర్?ప్లాన్?కు హెచ్?ఎండీఏ శ్రీకారం చుట్టనుంది. హైదరాబాద్? మహానగరంలో రానున్న కాలంలో ప్రజా రవాణా పరిస్థితి తెలుసుకోవడానికి సీఎంపీ ద్వారా అధ్యయనం చేస్తున్నారు. అలాగే ఎకనామిక్? డెలవప్?మెంట్ ప్లాన్?లో ఉపాధి అవకాశాలు, ప్రజల ఆదాయ మార్గాలను తెలుసుకుంటున్నారు. నగరంలో నీటి వనరులు, చెరువులు, అడవుల రక్షణ తదితర వాటిపై జీబీఈపీ ద్వారా అధ్యయనం చేస్తున్నారు. వీటి ఆధారంగా ప్రధాన మాస్టర్? ప్లాన్? రూపకల్పనకు కార్యాచరణ సిద్ధం చేయనున్నారు చేయనున్నారు. ప్రస్తుతానికి మహానగరంలో 5 రకాల మాస్టర్?ప్లాన్?లు అందుబాటులో ఉండగా వీటిని మెగా మాస్టర్?ప్లాన్?లో మిళితం చేసి ఒకటే అందుబాటులోకి రానుంది.

# పదవీకాలం ముగిసినందున జోక్యం చేసుకోలేం

- మేశ్ పౌరసత్వ వివాదంలో కీలక పరిణామం
- హైకోర్టు తీర్పునే సమర్థించిన సుప్రీంకోర్టు
- ఆది శ్రీనివాస్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం




**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
వేములవాడ నియోజకవర్గానికి సంబంధించి పదిహేనేళ్లుగా కొనసాగుతున్న పౌరసత్వ వివాదానికి సుప్రీంకోర్టు శుక్రవారం ముగింపు పలికింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వంపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రమేశ్ పోటీ చేసిన ఎన్నికల పదవీకాలం ఇప్పటికే ముగిసిపోయినందున, ఆ విషయాన్ని ఇప్పుడు పునరుద్ధరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఆది శ్రీనివాస్ తరపున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపిస్తూ, రమేశ్ దేశాన్ని మోసం చేసినట్లు హైకోర్టు గుర్తించినప్పటికీ ఆయన ఇప్పటికీ పింఛనుతో సహా ఇతర శాసనసభ ప్రయోజనాలను పొందుతున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. అయితే, సుప్రీంకోర్టు ఈ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదు. చెన్నమనేని రమేశ్ జర్మన్ పౌరసత్వం కలిగి ఉండి, ఆ విషయాన్ని దాచిపెట్టి ఎన్నికల్లో పోటీ చేశారని ఆరోపిస్తూ ఆది శ్రీనివాస్ 2019లో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, నిబంధనలు పాటించలేదన్న కారణంతో 2019 నవంబరులో రమేశ్ భారత పౌరసత్వాన్ని రద్దు చేసింది. కేంద్రం నిర్ణయాన్ని సవాలు చేస్తూ రమేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుదీర్ఘ విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు, 2024 నవంబర్ 6న కీలక తీర్పు వెలువరించింది. రమేశ్ జర్మన్ పౌరుడేనని నిర్ధారిస్తూ, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయడానికి, ప్రజా పదవులు చేపట్టడానికి అనర్హుడిగా ప్రకటించింది. 15 ఏళ్లుగా కోర్టును తప్పుదోవ పట్టించినందుకు ఆయనకు రూ. 30 లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ. 25 లక్షలు ఆది శ్రీనివాస్‌కు, రూ. 5 లక్షలు లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని ఆదేశించగా, రమేశ్ ఆ మొత్తాన్ని ఈ ఏడాది ఏప్రిల్‌లో చెల్లించారు. 2009 నుంచి 2018 వరకు జరిగిన నాలుగు ఎన్నికల్లోనూ రమేశ్ గెలుపొందగా, ఆది శ్రీనివాస్ రెండో స్థానంలో నిలిచారు. రమేశ్‌ను అనర్హుడిగా ప్రకటించినందున, ఆ పదవీకాలాలకు తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని శ్రీనివాస్ కోరారు. అయితే హైకోర్టు దీనిపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా సుప్రీంకోర్టు కూడా ఆయన అభ్యర్థనను తిరస్కరించడంతో ఈ వివాదానికి తెరపడినట్లయింది. కాగా, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ రమేశ్‌కు టికెట్ నిరాకరించగా, వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆది శ్రీనివాస్ విజయం సాధించారు.

# ట్రంప్ సుంకాల పేకమేడ కూలిపోతుంది

- అమెరికా ఆర్థికవేత్త కీలక వ్యాఖ్యలు
- ఓపిక పట్టండి అంటూ భారత్‌కు సలహా



**న్యూఢిల్లీ,ఆగస్ట్9( వెలుతురు):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పేరుతో భారత్?పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. దానిపై సొంత దేశంలోనే ట్రంప్‌కు వ్యతిరేకత ఎదురవుతోంది. పలువురు రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలు ట్రంప్ టారిఫ్? వార్?ను ఖండిస్తున్నారు. ఇప్పుడు ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. భారత్‌పై ట్రంప్? సుంకాల అంశంపై మాట్లాడారు. సుంకాలపై ట్రంప్ నిర్ణయాలు పూర్తిగా అర్థరహితమని ఓ జాతీయ మీడియా సంస్థతో స్టీవ్ హాంకీ వ్యాఖ్యానించారు. తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్లకపోవడమే మంచిదని అప్పట్లో నెపోలియన్ చెప్పారని అన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా ప్రపంచదేశాలతో వాణిజ్య యుద్ధాలు చేస్తూ తనను తానే నాశనం చేసుకుంటున్నారని అనిపిస్తోందని స్టీవ్ హాంకీ తెలిపారు. టారిఫ్‌లపై ట్రంప్ విధానాలు చాలా చెత్తగా ఉన్నాయని విమర్శించారు. సుంకాల అంటూ ట్రంప్ కడుతున్న పేక మేడ త్వరలోనే కూలిపోతుందని ఆయన దుయ్యబట్టారు. అప్పటివరకు భారత్, ట్రంప్ జోలికి వెళ్లకపోవడమే మంచిదని సూచించారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపిక పట్టి ఎదురుచూడాలని తెలిపారు. అమెరికన్ల వినిమయ ఖర్చులు పెరిగితే ద్రవ్యలోటు ఎక్కువవుతుందని అంచనా వేశారు. దీనివల్ల అమెరికా ఆర్థికవ్యవస్థకే నష్టం చేకూరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే భారత్?పై ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంలో తొలుత 25 శాతం టారిఫ్స్ విధించారు. అవి ఇటీవల అమల్లోకి కూడా వచ్చాయి. అంతకుముందు రోజే సుంకాలను మరో 25 శాతం పెంచారు. దీంతో 50 శాతానికి చేరాయి. రెండో పెంచిన సుంకాలు మరికొద్ది రోజుల్లో అమల్లోకి రానున్నాయి. ఇవి కాకుండా భవిష్యత్తులో మరింతగా విధిస్తామని తెలిపారు. సుంకాల విషయం తేలేవరకు న్యూఢిల్లీతో వాణిజ్య చర్చలు కూడా జరపబోమని తేల్చిచెప్పారు. దీంతో రెండు దేశాల మధ్య విభేధాలు వచ్చాయి. ట్రంప్ సుంకాలను భారత్ తీవ్రంగా ఖండించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఎవరికీ తలవంచమని తేల్చి చెప్పింది. "భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాల నిర్ణయం పూర్తిగా అర్థరహితం ఎక్కడో విషయం ఏంటంటే.. "తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్ళకపోవడం మంచిదే"ననేది నెపోలియన్ చెప్పిన మాట. ఇప్పుడు ట్రంప్ తో ప్రపంచ దేశాలకు ఇదే వర్తిస్తుంది. ప్రపంచ దేశాలతో వాణిజ్య యుద్ధం చేస్తున్న ట్రంప్ తనని తానే నాశనం చేసుకుని సమయం వస్తుందని అనిపిస్తుంది. భారతదేశ విషయానికి వస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపికతో ఉంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ను కదిలించకపోవడం మంచిది. ఎందుకంటే ట్రంప్ కట్టే టారిఫ్ పేక మేడ త్వరలోనే కుప్పకూలుతుంది" అని ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు. ఇతర దేశాల దిగుమతులపై సుంకాలు అధికంగా పెంచుతున్న నేపథ్యంలో అమెరికాను తమ వినిమయ ఖర్చులు పెరిగితే ద్రవ్యలోటు ఎక్కువవుతుందని హాంకీ అంచనా వేశారు. డోనాల్డ్ ట్రంప్ టారీఫ్ విధానాలు పరమ చెత్తగా ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. దీనివల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు నష్టం వచ్చే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రష్యాతో భారత్ వాణిజ్యం పెట్టుకుందని కారణంతో మన దేశంపై డోనాల్డ్ ట్రంప్ అధిక సంఖ్యలను విధించిన విషయం తెలిసిందే. ఇటీవలే 25 శాతం సుంకాలను విధించిన ట్రంప్ ఇప్పుడు మరో 25 శాతాన్ని అదనంగా టారిఫ్‌లు పెంచుతూ మొత్తంగా 50% విధించిన విషయం తెలిసిందే. అయితే ఈ సుంకాల విషయం తేలే వరకు ఢిల్లీ తో అనగా మోడీ ప్రభుత్వంతో ఎలాంటి చర్చలు జరిపేది లేదని ట్రంప్ స్పష్టం చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య విభేదాలు ఏర్పడినట్లు అయ్యింది. అయితే ఇప్పటికే ట్రంప్ నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇది అన్యాయం, అసమంజసమైనదని పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఎంత దూరమైనా వెళ్తామంటూ స్పష్టం చేసింది.

# ఆగస్ట్ 15న అలస్కాలో భేటీ కానున్న ట్రంప్, పుతిన్

- అమెరికా, రష్యా అధ్యక్షుల మధ్య కీలక సమావేశం
- ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై చర్చించే అవకాశం
- భేటీని స్వాగతించిన భారత విదేశాంగ శాఖ
- భారత్‌కు సుంకాల ఊరట లభించే అవకాశం



**న్యూఢిల్లీ,ఆగస్ట్9( వెలుతురు):**
ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఆగస్ట్ 15న అలస్కాలో ఈ భేటీ జరగనున్నట్లు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. గత కొంతకాలంగా ఉద్రిక్తంగా ఉన్న ఉక్రెయిన్ యుద్ధానికి ఈ సమావేశం ఒక ముగింపు పలుకుతుందని ప్రపంచ దేశాలు ఆశిస్తున్నాయి. గత మూడు రోజులుగా చోటుచేసుకున్న వేగవంతమైన పరిణామాల అనంతరం ఈ భేటీ ఖరారైంది. "ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సమావేశం ఆగస్ట్ 15, శుక్రవారం నాడు అలస్కాలో జరుగుతుంది" అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. ఈ సమావేశం భారత్‌కు కూడా ఎంతో కీలకం కానుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాషింగ్టన్, భారత్‌పై విధించిన 25 శాతం అదనపు సుంకాల భవిష్యత్తు ఈ భేటీతో తేలే అవకాశం ఉంది. ఈ పరిణామాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతించింది. అమెరికా, రష్యా మధ్య కుదిరిన ఈ అవగాహనను అభినందిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. "ఈ సమావేశం ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికి, శాంతికి అవకాశాలు కల్పిస్తుందని ఆశిస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీ అనేకసార్లు చెప్పినట్లుగా 'ఇది యుద్ధాల యుగం కాదు'" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఈ శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. శిఖరాగ్ర సమావేశానికి ముందు రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీతో శుక్రవారం సాయంత్రం ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ అంశంపై అమెరికాతో జరిగిన చర్చల వివరాలను ఆయన మోదీకి వివరించారు. భారత్–రష్యా మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యం దృష్ట్యా, అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్‌తో జరిగిన సమావేశంలోని కీలక అంశాలను పుతిన్ పంచుకున్నారని రష్యా అధ్యక్ష కార్యాలయం తెలిపింది. పుతిన్ అందించిన వివరాలకు ధన్యవాదాలు తెలిపిన ప్రధాని మోదీ, వివాదానికి శాంతియుత పరిష్కారం కనుగొనాలన్నదే భారత్ స్థిరమైన వైఖరి అని పునరుద్ఘాటించారు. ఈ సమావేశానికి ట్రంప్ ప్రత్యేక దూత స్టీవెన్ విట్కాఫ్, పుతిన్‌తో మాస్కోలో జరిపిన చర్చలే పునాది వేశాయి. ఈ చర్చల అనంతరం ట్రంప్ మాట్లాడుతూ, పుతిన్‌తో సానుకూల చర్చలు జరిగాయని, శాంతి నెలకొనేందుకు మంచి అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇరు దేశాల ప్రయోజనాల కోసం కొన్ని భూభాగాల మార్పిడి కూడా ఉండొచ్చు" అని ట్రంప్ వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.

10 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 74 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ఆదివాసి పోరాటాలను భావితరాలకు తెలియజేయాలంటే గ్రామ గ్రామాన ఉద్యమ వీరుడు. కొమరం సూర్ విగ్రహాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదివాసి పోరాటాలను భావితరాలకు తెలియజేయాలంటే గ్రామ గ్రామాన ఉద్యమ వీరుడు. కొమరం సూర్

## భారీ వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తం

- చెరువులను తలపిస్తున్న రహదారులు
- నిండుకుండలా హిమాయత్‌సాగర్
- 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల
- తెలంగాణకు ఐఎండీ బిగ్ అలర్ట్..
- మరో 4 రోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
కనీవినీ ఎరగని వర్షం. ఈ మధ్యకాలంలో ఇలాంటి వర్షాన్ని మేము చూడలేదని ప్రజలు చెబుతున్నారు. దాదాపు సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమైన వర్షం... ఆ తర్వాత తీవ్ర రూపం దాల్చింది. కేవలం రెండు గంటల్లో నగర వ్యాప్తంగా సగటున 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది.



## సీఎం, డిప్యూటి సిఎంలకు రాఖీలు కట్టిన మంత్రులు

**హైదరాబాద్,ఆగష్టు 9( వెలుతురు) :**
రక్షాబంధన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళా మంత్రులు రాఖీలు కట్టారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పార్టీ నేతలు తదితరులు సీఎంకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఉప



## ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

- సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల ఏర్పాటు
- రూ.80,000 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డితో ఎన్టీపీసీ చైర్మన్ భేటీ

**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
తెలంగాణకు ఇదో శుభకర దినంగా చెప్పాలి. పునరుత్పాదక ఇంధన రంగంపై దృష్టి సారించిన జాతీయ శక్తి రంగంలో అగ్రగామి ఎన్టీపీసీ.. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం.. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో సమావేశమయ్యారు. తమ భవిష్యత్ ప్రణాళికలను వివరించింది. రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు



## ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- జిల్లాల కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్ష
- ఖాళీ స్థలాలను గుర్తించాలని ఆదేశం



**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గ్రామ పంచాయతీల నుంచి సెక్రటేరియట్ వరకు అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు.



## మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష...
# మా దోపిడీకి మీరు రక్ష

- ఇదీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు....
- అందుకే అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోవడం లేదు
- విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు?
- పెద్ద ఎత్తున వాటా ముట్టినందునే దీనిపై కాంగ్రెస్ నోరు మెదపడం లేదా?
- ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విచారణపై మాకు నమ్మకం లేదు
- జడ్జీలను, సీఎం, కేంద్ర అధికారులను పిలిచి విచారించే స్థాయి సిట్ కు లేదు
- సీబీఐ విచారణ కోరడానికి అనేక కారణాలున్నాయి
- కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే అవకాశమే ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది
- కేటీఆర్ లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదు
- ఫోన్ ట్యాపింగ్ పై కుటుంబ సభ్యులతో కలిసి గుడిలో ప్రమాణం చేసే దమ్ముందా?
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నేను దేవుడి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధం
- దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి
- కేటీఆర్ లెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదు
- ఎస్ఐబీని నీచమైన పనులకు వాడుకున్న దుర్మార్గులా మాకు చెప్పేది?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి
- కవితకు కూడా నోటీసులిచ్చి ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరపాలి
- ఫోన్ ట్యాపింగ్ కాలేదని హరీష్ రావు ప్రమాణం చేయగలరా?
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...
- కుటుంబ సభ్యులు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్న కేంద్ర మంత్రి

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 09:**
"రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష...మా దోపిడీకి మీరు రక్ష. అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయి" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు



ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేటీఆర్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ములేకు చేసిన తప్పులు,

## రాజ్యాంగం మార్చాలన్న కుట్రలో బిజెపి

- క్విట్ బిజెపి నినాదంతో ముందుకు వెళ్లాల్సందే
- గాంధీభవన్‌లో క్విట్ ఇండియా కార్యక్రమంలో పిసిసి చీఫ్




**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిజెపి చర్యలన్నీ ఈ కోవలో భాగంగానే సాగుతున్నాయని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. క్విట్ బిజెపి నినాదంతోనే దేశానికి రక్ష అన్నారు. అలాగే.. ఎలక్షన్ కమిషన్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్

## ఓట్ల చోరీ ఆరోపణలపై అఫిడవిట్ ఏది?

- లిఖితపూర్వక రాహుల్ ఎందుకు ఇవ్వలేదు
- ఎన్నికల సంఘంపై రాహుల్ కు నమ్మకంలేదు
- అలాంటప్పుడు పదవులకు రాజీనామా చేయండి
- బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా



**న్యూఢిల్లీ,ఆగస్ట్9( వెలుతురు):**
ఓట్ల చోరీ ఆరోపణలపై లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లిఖితపూర్వక అఫిడవిట్?ను ఇవ్వనందుకు బీజేపీ తీవ్రంగా విమర్శించింది. ఎన్నికల సంఘంపై రాహుల్? గాంధీకి నమ్మకం లేకపోతే తన పదవికి రాజీనామా చేయాలని పేర్కొంది. కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఈసీపై నమ్మకం లేకుంటే తమ పదవులకు రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. దిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో



## రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం

- ఇరు దేశాల భూభాగాల మార్పిడి ఉంటుంది
- శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశిస్తున్నా
- డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్9( వెలుతురు):**
మూడున్నరేళ్లు గడిచినా రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి తెరపడలేదు. ఈ యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన వంతు ప్రయత్నం

## జీవో 3ను పునరుద్ధరిస్తాం

- గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దు
- గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లు తెస్తాం
- ఏజెన్సీలో అభివృద్ధికి వేల కోట్ల నిధులు
- 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు
- పాడేరులో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి,ఆగస్ట్9( వెలుతురు):**
గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ





ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్‌ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఏజెన్సీలోని

## రెండు కేటగిరీలుగా వేతనాలు

- సినీ కార్మికుల వేతనాల పెంపుపై స్పష్టత
- యాక్టీవ్ ప్రొడ్యూసర్స్ మీడియా సమావేశం

తెలుగు చలనచిత్ర పరిశ్రమ

**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపు అంశంపై గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు నిర్మాతలు తెరదించారు. వేతనాలను పెంచేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే కొన్ని షరతులు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

# సంపాదకీయం.. గాలికొదిలేసిన గిరిజన సంక్షేమం

గిరిజనుల అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. కనీస రహదారులు, వైద్యం, విద్య, మంచినీరు వంటి సదుపాయాలు నేటికీ గిరిజన గూడాల్లో కనిపించవు. ఆపదొస్తే డోలీలో మోసుకు అవడం ఇప్పటికీ ఈచూస్తున్నాం. ఇటీవల ఓ గర్భిణిని కాన్పు కోసం డోలీలో వర్షంలో తడుచుకుంటూ మోసుకొచ్చారు. అంటే ఇంకా మనం వారి అభివృద్ధి విషయంలో వెనకబడే ఉన్నామని చెప్పాలి. ఎపిలో పవన్ కళ్యాణ్ డిప్యూటి సిఎం అయ్యాక కొన్ని సమస్యలపై దృష్టి సారించారు. అందుకు ఆయనను అభినందించాల్సిందే. అలాగే తెలంగాణలో సీతక్క అడవిబిడ్డ కావడంతో వారి కష్టాలు తెలుసుకుని ముందుకు సాగుతున్నారు. తనవంతుగా వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే మిగతా రాష్ట్రాల సంగతి పక్కన పెడితే తెలుగు రాష్ట్రాల్లో వారి జీవితాల్లో ఇంకా వెలుగులు నిండలేదు. ప్రభుత్వాలు చెబుతున్నంతగా అభివృద్ధి జరగడంలేదు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం 1994లో ఐక్యరాజ్య సమితి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవంగా ప్రకటించింది. ఏటా ఉత్సవాలు చేయడం, వారికి తాయిలాలు ప్రకటించడం తప్ప గట్టిగా చర్యలకు మాత్రం పూనుకోవడం లేదు. ప్రభుత్వాలు మారినా ఆదివాసీల పట్ల పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. నేటికీ వైద్యం అందుబాటులో లేదు. ప్రతి సంవత్సరం మలేరియా, -టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో వందలాది మంది



మరణిస్తున్నారు. ఆసుపత్రులు ఎన్ని ఉన్నా సరైన మందుల, వైద్యులు, ఇతర సిబ్బంది కొరత వెంటాడుతుంది. సరైన రహదారి సౌకర్యాలు లేక నేటికీ గిరిజనులు డోలీమోతతోనే ఆసుపత్రికి చేరుతున్నారు. కొన్ని సందర్భాల్లో సమయానికి వైద్యం అందక దారి మధ్యలోనే మరణిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో విద్య అందనంత దూరంలో ఉంది. ప్రతి సంవత్సరం ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ గురుకులాల్లో సీట్ల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. అంతంత మాత్రమే సీట్లు ఉండడంతో చదువు మధ్యలోనే ఆగిపోతుంది. సంక్షేమ హాస్టళ్లల్లో సౌకర్యాలు లేమి, పౌష్టికాహారం లోపంతో పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. చదువుకున్న విద్యార్థులకు సరైన ఉపాధి లేక రోజురోజుకూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా తయారైంది. చదువుకున్న యువతీయువకులు వలసలు వెళ్తున్నారు. లక్షల కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద ఉన్న ప్రకృతి మధ్యలో నిరుపేదలుగా జీవనం కొనసాగిస్తున్నారు. మనదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో వీరి సంఖ్య ఎక్కువగా ఉంది. అక్షరాస్యతతో పోలిస్తే గిరిజన ప్రాంతంలో అక్షరాస్యత అతి తక్కువ. మహిళ అక్షరాస్యత 34.67 శాతం. గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులు రాజ్యాంగం కల్పించింది. వీరి అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు, పరిపాలన వ్యవస్థ ఉండాలని రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ అమలు జరగడం లేదు. షెడ్యూల్ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నాన్ షెడ్యూల్ మండలాల్లో వేలాదిమంది గిరిజనులు ఉన్నారు. వీరి గ్రామాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో కలపాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నా గిరిజన చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. మెజార్టీ గిరిజనులు అడవిలో జీవిస్తున్నారు. విలువైన ఖనిజాలు కూడా వీరి నిర్వాసిత ప్రాంతాల్లో ఉన్నాయి. ఇంత విలువైన సంపదను గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఆదివాసీలకు రక్షణగా ఉన్న చట్టాలను బలహీనం చేసి, అటవీ భూమి, సహజ వనరులను బహుళజాతి, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. మనం ఎంతో అభివృద్ధి చెందామని భావిస్తున్న ఈ రోజుల్లో కూడా ఆదివాసీలు కనీస సౌకర్యాలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు నోచుకోలేదు. ఆదివాసీలను భూముల నుండి దూరం చేసే కుట్రలు సాగుతున్నాయి. గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70, అటవీ హక్కుల చట్టాలను ఒక్కొక్కదాన్ని నీరు గారుస్తున్నారు. అటవీ భూముల్ని సాగు చేసుకున్న వారికి అటవీహక్కుల చట్టం ప్రకారం 10 ఎకరాల వరకూ హక్కుపత్రాలు ఇవ్వాలి. కానీ గిరిజనుల సాగులో ఉన్న భూములకు నేటికీ పట్టాలు ఇవ్వడం లేదు.

హక్కు పత్రాలు ఇచ్చిన అరెకరం, ఎకరం లోపునే ఎక్కువ మందికి ఇచ్చారు. అడవులను నమ్ముకుని బతుకుతున్న కోట్లాదిమంది బతుకు నాశనం చేసే నిర్ణయం కేంద్రం తీసుకొచ్చింది. గ్రామసభ అనుమతి లేకుండా అటవీ భూములను వివిధ ప్రాజెక్టులకు వినియోగించే ప్రక్రియకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. అటవీ పరిరక్షణ నిబంధనలకి 2022లో నోటిఫైడ్ చేస్తూ కేంద్ర పర్యావరణ అటవీశాఖ ఆదేశాలు జారీ చేసింది. అడవుల్లో నివశించే గిరిజనుల అనుమతి అవసరం లేకుండా భూములు కేటాయింపు జరుగుతోంది. ఇది అత్యంత ప్రమాదకర మని ఇప్పటికే గిరిజన సంఘాలు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలో అడవులను నమ్ముకుని కోట్లాదిమంది జీవిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. నదీ జలాలన్నీ ఏజెన్సీల్లోనే ఉన్నాయి. కానీ ఆదివాసీలకు రక్షిత మంచినీరు అందుబాటులో లేదు. ఏజెన్సీ గ్రామాలకు సంపూర్ణంగా విద్యుత్ సదుపాయం లేదు. ఈ సమస్యలను పరిష్కరించకుండా ఎన్ఇన హామీలు ఇచ్చినా గిరిజన సంక్షేమం నెరవేరదని పాలకులు గుర్తించాలి. కనీస సౌకర్యల కల్పన విద్యవిద్యం వంటి విషయాల్లో అడుగులు పడాలి.

**ఆదివాసి పోరాటాలను భావితరాలకు తెలియజేయాలంటే గ్రామ గ్రామాన ఉద్యమ వీరుడు. కొమరం సూర్ విగ్రహాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది**

విగ్రహాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదిమ గిరిజన కోలం సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్ లోని టిటిడి కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా ఆదివాసి వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాలు ఎన్నో మారుతున్నప్పటికీ ఆదివాసులకు రావలసిన ఫలాలు ఇంకా ఇంకా అందడం లేదన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదివాసుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇల్లు లేని పివిటిజి లకు ఇల్లు మంజూరయ్యేలా రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి కి దృష్టికి తీసుకెళ్తా అన్నారు. ఇప్పటికే 1089 మందికి ఇల్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. సంఘం అభివృద్ధికి ధనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. నాయకులు. కొడప సోనీ రావ్. మనవి గోవిందరావు డేకం రాము డేకం లక్ష్మణ్. గణపత్రావ్. జంగు గారికి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జీవో 3ను పునరుద్ధరిస్తాం

1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టూరిజం హబ్స్‌గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. "అరకు కాఫీ అంటే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒక బ్రాండ్. నేను ప్రమోట్ చేసిన ఈ బ్రాండ్‌ను పారిస్ వంటి నగరాల్లో సైతం ప్రదర్శించాం. ప్రస్తుతం పాడేరు ఏజెన్సీ పరిధిలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతుండగా, దానిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు మరో లక్ష ఎకరాల్లో సాగును విస్తరించి గిరిజన రైతన్నలకు మరింత చేయూతనిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఒకప్పుడు ఏజెన్సీ ప్రాంతాలంటే గంజాయికి అడ్డా అనే చెడ్డపేరు ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాలు కలుషితమయ్యాయని, కానీ తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీల సంపూర్ణ అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చంద్రబాబు ఉద్ఘాటించారు. గిరిజనుల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగా రూ.482 కోట్ల వ్యయంతో ఏజెన్సీ ప్రాంతాల్లో ఐదు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తున్నామని తెలిపారు. డోలీ మోతలు లేని సమాజం కోసం 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశామని, గర్భిణీలకు ప్రత్యేక పోషకాహార ప్యాకేజీలు అందిస్తున్నామని వివరించారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన కింద విశాఖ జిల్లా పరిధిలోని గిరిజనులకు 54 వేల ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని, అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్థానికంగా యువతకు ఉపాధి కల్పించేందుకు 1000 హోం స్టేల ఏర్పాటుకు ఆర్థికంగా అండగా నిలుస్తామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతో రవాణా కష్టాలు తీరుస్తామని, ఇప్పటికే రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కట్టుబడి ఉన్నామని, 'తల్లికి వందనం' పథకం ద్వారా 4.86 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లు జమ చేశామని గుర్తుచేశారు. రద్దయిన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా స్థానిక గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. అంతకుముందు, వంజంగిలో మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న చంద్రబాబు, ఆలయ అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ నృత్యాలను తిలకించారు.

### సామాజిక న్యాయానికి శంఖినాదం చేసిన

# రాజ్యాంగ యోధుడు... పీ. శివశంకర్..

**భారత రాజకీయ, న్యాయ, పరిపాలనా రంగాలలో విశిష్ట ముద్ర వేసిన ఆణిముత్యంలాంటి వ్యక్తిత్వం. ఆయన ఒక సామాన్య న్యాయవాదిగా తన జీవిత ప్రయాణాన్ని ప్రారంభించి, భారత రాజ్యాంగ పరిరక్షణకు అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించి, న్యాయమూర్తిగా ప్రజలకు న్యాయం అందించేందుకు కట్టుబడి పనిచేసిన ఆయన, ఆపై కేంద్ర ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రి, విదేశాంగ మంత్రి వంటి అత్యంత కీలక పదవుల్లో బాధ్యతలు నిర్వహించారు.**

న్యాయశాఖ మంత్రిగా పని చేస్తున్న సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు న్యాయవ్యవస్థను ప్రజలకు చేరువ చేయడంలో సహకరించాయి. ముఖ్యంగా న్యాయ సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా ఆయన తీసుకున్న విధానాలు, న్యాయసంబంధ సమస్యల పరిష్కారానికి నూతన దిశను చూపించాయి. అంతేకాకుండా విదేశాంగ మంత్రిగా పనిచేసినప్పుడు భారత్ అంతర్జాతీయ వేదికలపై తన పరిపక్వతతో, వివేకంతో, ఖచ్చితమైన వైఖరితో ప్రతిష్టను పెంచాడు.పీ. శివ శంకర్ వ్యక్తిత్వంలో స్పష్టత, స్వచ్ఛత ప్రధాన లక్షణాలు. ఆయన నిర్ణయాలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ వంటి విలువలకే అంకితంగా ఉండేవి. రాజకీయాలలో నైతికత, నిజాయితీ కొరవడుతున్న సందర్భాలలో కూడా ఆయన నడచుకున్న మార్గం ఒక ఉదాహరణగా నిలిచింది. అధికారంలో ఉన్నా, లేకపోయినా, ప్రజల పక్షాన నిలబడే విధంగా ఆయన వ్యవహరించారు.

సామాజిక న్యాయ సాధన పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత గొప్పది. వెనకబడిన వర్గాల అభ్యుదయానికి కృషి చేస్తూ, న్యాయపరమైన హక్కుల కోసం పోరాటం చేయడంలో ఆయన పాత్ర మరువలేనిది. రాజకీయ నాయకుడిగా కాకుండా, ఒక న్యాయవాది, ఒక ఉద్యమకారుడిగా ఆయన చూపిన తపన, చిత్తశుద్ధి నేటి తరానికి ప్రేరణగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో పీ. శివ శంకర్ గారి జీవితం అనేది కేవలం ఒక వ్యక్తిగత విజయగాథ కాదు. అది భారత రాజ్యాంగ విశిష్టతను, న్యాయ విలువలను, ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లే పయనం. ఆయన సేవలు, త్యాగం, నిర్దోషమైన పరిపాలన భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఇక1929లో జన్మించిన పీ. శివ శంకర్ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి న్యాయవాదిగా తన వృత్తిని ప్రారంభించారు. సమర్థ న్యాయవాదిగా పేరు పొందిన ఆయన, ప్రజల సమస్యలపై శ్రద్ధ చూపడమే కాకుండా, సామాజిక దృష్టితో న్యాయాన్ని చూడగల సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకున్నారు.1974-75 మధ్యకాలంలో, ఆయన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించడం, ఆయన న్యాయవాదిత్వం ఎంతగానో అర్హత సాధించిందనడానికి నిదర్శనం. న్యాయమూర్తిగా తాత్కాలికంగా ఉన్నప్పటికీ, ఆయన తీర్పులు న్యాయ వివేకంతో కూడినవిగా, సామాజిక న్యాయానికి తోడ్పడేవిగా ఉండేవి. న్యాయ రంగంలో ప్రతిభను చాటిన శివ శంకర్, ఆ తర్వాత భారత జాతీయ కాంగ్రెస్లో చేరి రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. 1979లో తొలిసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. అంతే కాకుండా, న్యాయమూర్తి స్థాయిలో ఉండి రాజకీయం చేపట్టిన అరుదైన వ్యక్తిగా గుర్తింపు పొందారు.1980లో ఇందిరాగాంధీ నాయకత్వంలో ఏర్పాటు అయిన కేబినెట్‌లో ఆయన కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ శాఖలో ఆయన చేసిన మార్పులు, న్యాయ వ్యవస్థను సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఉద్దేశాలు స్పష్టంగా కనిపించాయి.

### కీలక శాఖల్లో మంత్రిగా సేవలు:

న్యాయ & న్యాయశాఖ మంత్రి (1980-82, 1987-88): న్యాయ వ్యవస్థ పట్ల గౌరవంతో పాటు, నూతన ఆవిష్కరణలతో మార్పులు తీసుకువచ్చే దిశగా పనిచేశారు. బహుళ న్యాయవాదుల నియామకాల్లో పారదర్శకత కోసం ప్రయత్నించారు.

### పెట్రోలియం మంత్రి (1982-84):

భారతదేశం పెట్రోలియం దిగుమతులపై ఆధారపడుతున్న సమయంలో, ఆయిల్ పరిశ్రమలో పారదర్శకత పెంచేందుకు, విధానపరమైన నూతన మార్గాలను అన్వేషించారు.

విదేశాంగ మంత్రిగా (1986): భారత విదేశాంగ విధానానికి సమతుల్యమైన దిశనిచ్చేలా పనిచేశారు. శాంతియుత విదేశీ సంబంధాలను మెరుగుపర్చే విషయంలో ఆయన పోషించిన పాత్ర ముఖ్యమైనది.

### వాణిజ్యం, మానవ వనరుల అభివృద్ధి శాఖలు:

దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా విధానాల రూపకల్పన చేశారు. ప్రత్యేకించి, యువతలో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టారు. పీ. శివ శంకర్ ప్రణాళికా సంఘం (Planning Commission) ఉపాధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో, సామాజిక న్యాయ ఆధారిత అభివృద్ధి నమూనాలపై దృష్టి పెట్టారు. వెనుకబడిన వర్గాలకు అవకాశాల కల్పన, విద్య, ఆరోగ్య రంగాల్లో సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించారు. రాజ్యసభలో ఆయన హౌస్ లీడర్‌గా, ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన తీరు, ఆయన రాజనీతిలోని నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. బిల్లు చర్చల్లో పాల్గొనడం, పక్షపాత రహితంగా వ్యవహరించడం, రాజ్యాంగాన్ని ఆధారంగా చేసుకొని విపక్షాల విశ్లేషణ చేయడం - ఇవన్నీ ఆయన నిబద్ధతకు నిదర్శనాలు. సిక్కిం గవర్నర్ (1994-95), కేరళ గవర్నర్ (1995-96) ఈ రాష్ట్రాల్లో గవర్నర్‌గా ఉన్న సమయంలో రాజ్యాంగ ప్రమాణాలకు కట్టుబడి, రాష్ట్ర ప్రభుత్వాలతో సౌహార్దపూర్వక సంబంధాలు కొనసాగించారు. ముఖ్యంగా, కేరళలో ఆయన తీరుతెన్నులపై మేధావుల నుంచి ప్రశంసలు వచ్చాయి. పీ. శివ శంకర్ వేశ్యావృత్తిలో ఉన్న మహిళలకు మానవ హక్కుల దృష్టితో సహకరించిన తొలి ప్రముఖ నేతలలో ఒకరు. అలాగే, అనేక చట్టాలలో వెనుకబడిన వర్గాల కోసం రిజర్వేషన్లు, అధికారాల్లో వారి ప్రాతినిధ్యం పెంచే విధంగా మార్పులు తీసుకురావడంలో ఆయన్ను కీలకంగా భావించాలి. వ్యక్తిగతంగా ఆయన జీవితం సాదాసీదాగా, అహంకార రహితంగా ఉండేది. సంపదల పట్ల వ్యామోహం లేకుండా, సేవే లక్ష్యంగా జీవితాన్ని గడిపారు. న్యాయపరమైన, రాజ్యాంగబద్ధమైన విలువలను పాటిస్తూ, ప్రామాణికతకు ప్రతీకగా నిలిచారు.2017లో పీ. శివ శంకర్ మరణించారు. అయితే ఆయన తత్వం, సేవలు, రాజ్యాంగంపై ఆయన నమ్మకం ఇంకా ప్రేరణగా నిలుస్తున్నాయి. నేటి రాజకీయాల్లో, నైతిక విలువలు తగ్గిపోతున్న తరుణంలో, ఆయన జీవితం ఒక పాఠంగా నిలుస్తుంది.పీ. శివ శంకర్ గారి జీవిత విశేషాలను చూస్తే,ఆయన ఒక న్యాయవాది మాత్రమే కాదు, రాజ్యాంగ పండితుడు, రాజకీయ తత్వవేత్త, సామాజిక న్యాయ యోధుడు, ప్రజాస్వామ్య పరిరక్షకుడు. ఆయన చేసిన సేవలు, తీయించిన మార్గాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో నైతికత ఎలా ఉండాలో, ఒక వ్యక్తి ఎంత స్థిరమైన విలువలతో సుదీర్ఘ ప్రయాణం చేయగలడో ఆయన చూపించారు. ఆయన 96వ జయంతి సందర్భంగా ఆయన సేవలకు ఘన నివాళి తెలుపుకుందాం.



మన్నారం నాగరాజు

## ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం సుముఖత..!

ఎన్టీపీసీ వెల్లడించింది. ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్.. నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్ల ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతో ఉపాధి అవకాశాల సృష్టించడం.. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## సిఎం, డిప్యూటి సిఎంలకు రాఖీలు కట్టిన మంత్రులు

ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులకు మంత్రి సీతక్క రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు.

## ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్స్

హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నాడు ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో భట్టి విక్రమార్క సమీక్షించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి, రెడ్కో సిఎండి అనిలా తదితరులు పాల్గొన్నారు. అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని చెప్పారు. కలెక్టరేట్లలో ఏమైనా మంచి డిజైన్లు ఉంటే కనుక వాటిని హైదరాబాద్ కు పంపాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు ఆయన సూచించారు. గ్రామపంచాయతీ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామన్నారు. వాటి ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు హైదరాబాద్ కు పంపాల్సిన వివరాలకు సంబంధించి ఒక ప్రశ్నావళిని పంపించారు. అందులో అన్ని వివరాలు నమోదు చేసి వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫీసుకి పంపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల భవనాలపై తెలంగాణ ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను భట్టి విక్రమార్క ఆదేశించారు. నీటిపారుదల శాఖ, రోడ్లు భవనాల శాఖ పరిధిలో ఖాళీ స్థలాలు ఉన్నాయని, వాటి వివరాలు సైతం పంపాలని కలెక్టర్లకు సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం కింద 6.70 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసింది. ఈ భూముల్లో నల్లమల డిక్లరేషన్ కింద ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామని కలెక్టర్లకు భట్టి విక్రమార్క వివరించారు. నల్లమల డిక్లరేషన్ లో భాగంగా ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలో ప్రారంభించాం. ఈ ఆగస్టు నెలలోనే ఆదిలాబాద్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించే ఆలోచనలోప్రభుత్వం ఉంది. ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కనుక కలెక్టర్లు దీనిపై సత్వరం స్పందించి వారంలోగా వివరాలు పంపండి, ఈ విషయాల్లో ఏమైనా సందేహాలు ఉంటే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సీఎండీలు, ని సంప్రదించాలని' కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

## రాజ్యాంగం మార్చాలన్న కుట్రలో బిజెపి

ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీ–పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్య్ర ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. 1942లో బ్రిటీ–ష్ పాలకులను తరిమి కొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైనదని ఉద్ఘాటించారు. డూ ఆర్ డై నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారని కొనియాడారు. నేడు అధికారంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్ చరిత్రను తుడిచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్.. నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలను చరిత్రలో లేకుండా చేద్దామని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలను వాడుకొని ప్రతిపక్షాలపై మోదీ ప్రభుత్వం కుట్ర పూరిత దాడి చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్.. బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందని ఆక్షేపించారు. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని దుయ్యబట్టారు. క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు అని ఉద్ఘాటించారు. కులాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో ఒక్కరంటే ఒక్కరూ కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లేరని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ దేశ స్వాతంత్య్ర కోసం ఉద్యమం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఈ దేశ రక్షణ కోసం పని చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఓట్ల చోరీ ఆరోపణలపై అఫిడవిట్ ఏది?

నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'రాహుల్ గాంధీ మీడియా ముందుకు వచ్చి నిరాధారమైన ఆరోపణలు చేస్తారు. కానీ రాజ్యాంగబద్ధమైన సంస్థ సాక్ష్యాలు, లిఖితపూర్వక ప్రకటన అడిగితే నిరాకరిస్తారు. అలాగే ఎన్నికల సంఘం నిజాయితీపై ఎలాంటి సందేహం లేదని, సంవత్సరాలుగా నిష్పక్షపాత సంస్థగా పేరు తెచ్చుకుందని సుప్రీం కోర్టు గమనించింది(గతంలోని సుప్రీం కోర్టు తీర్పులను ప్రకారం). రాహుల్ గాంధీ మీకు ఎన్నికల సంఘం, సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై నమ్మకం లేకపోతే ఒక పని చేయండి. ముందుగా మీరు లోక్?సభ సభ్యత్వానికి రాజీనీమా చేయండి. ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ కూడా రాజీనామా చేయండి. ఎందుకంటే మీరు ఎన్నికల సంఘంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు' అని భాటియా అన్నారు.రాహుల్ గాంధీ ఓటు ఛోరీ వాదనను అబద్ధమని భాటియా అభివర్ణించారు. అశాంతికర శక్తి రాహుల్ ఇప్పుడు విధ్వంసకుడుగా మారాడని అన్నారు. ఆయన రాజ్యాంగాన్ని, భారత ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈసీ అధికారులను బెదిరించడం ద్వారా రాజ్యాంగ సంస్థలపై యుద్ధం మొదలుపెట్టారని భాటియా విమర్శించారు. ఇక కాంగ్రెస్ పాలిత కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా రాజీనామా చేయాలని గౌరవ్ భాటియా అన్నారు. ఎందుకంటే వారి పార్టీ ప్రధాన నాయకులకు ఎన్నికల సంఘంపై నమ్మకం లేదని అన్నారు. మీకు అనుకూలంగా ఉంటే ఆమోదిస్తారు, అసౌకర్యంగా ఉంటే తిరస్కరించి ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేస్తారని ఆరోపించారు. అలాంటివి పనిచేయవని అని అన్నారు.బిహార్? ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర మంత్రి ప్రతాప్?రావు జాదవ్ అన్నారు. సాంబా జిల్లాలో సిందూర్ మహా రక్తదాన్ అనే కార్యక్రమాన్ని జాదవ్ ప్రారంభించారు. అనంతరం మీడయాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'భారత్ ప్రజాస్వామ్య పాలనలో ఉందని, ఎన్నికల సంఘం దానికి ముఖ్యమైన స్తంభం. ఎవరైనా తమకు న్యాయం జరగడం లేదని భావిస్తే, వారు సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు. ఎన్నికలు సంఘం అఫిడవిట్ సమర్పించమని అడిగితే పార్లమెంట్?లో ప్రయాణం చేశానని చెబుతున్నారు. ఆయన స్వయంగా తనను తానే ఇబ్బందుల్లోకి నెట్టుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలిచినప్పుడు ఈసీ ప్రశంసించారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక ఆరోపణలు మొదలుపెట్టారు' అని జాధవ్ విమర్శించారు.

## రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం

చేస్తున్నారు. ఇందులో భాగంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీ అయ్యేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ట్రంప్ ఒక ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందంలో భూభాగాల మార్పిడి కూడా ఉంటుందని చెప్పారు. తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ట్రంప్ స్పందిస్తూ... రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కుదురుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందంలో భాగంగా కొన్ని భూభాగాలు వెనక్కి తీసుకోవడం, కొన్ని భూభాగాలు మార్చుకోవడం జరుగుతుందని చెప్పారు. అయితే, ఏయే భూభాగాలు అనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. వాస్తవానికి ఈనెల 15న అలస్కా వేదికగా పుతిన్ తో భేటీ కానున్నట్టు ట్రంప్ తొలుత ప్రకటించారు. అయితే, దీనిపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో, తొలుత పుతిన్ తో ద్వైపాక్షిక భేటీ జరిపి కాల్పుల విరమణ ఒప్పందానికి ఒప్పించాలని ట్రంప్ భావిస్తున్నట్టు సమాచారం.

## మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష...
## మా దోపిడీకి మీరు రక్ష

పాపాల నుండి తప్పించుకునేందుకు లీగల్ నోటీసుల పేరుతో భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ను "ఫోన్ ట్యాపింగ్ జరిగిందని మావద్ద సమాచారముంది. ఆధారాలున్నాయి. ఇదే విషయంపై ఏ గుడికైనా కుటుంబ సభ్యులతో కలిసి వస్తా. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దేవుడి సాక్షిగా ప్రమాణం చేస్తా...అదే సమయంలో నువ్వు కూడా నీ భార్యాపిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ఫోన్ ట్యాపింగ్ జరగలేదని వాళ్లందరితో కలిసి ప్రమాణం చేస్తావా?" అని సవాల్ విసిరారు. దమ్ముంటే తన సవాల్ కు స్పందించాలని అన్నారు.

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రోజున కరీంనగర్ లోని తన నివాసంలో బండి సంజయ్ కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, జర్నలిస్టులతో కలిసి రాఖీ సంబురాలు జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి రాఖీలు కట్టి స్వీట్లు తిన్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానామిచ్చారు. ఏమన్నారంటే....

రాష్ట్ర ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు. ఈ దేశ, ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ నాకు నువ్వు రక్ష, నేను నీకు రక్ష అని చెప్పేలా జరుపుకునే పండుగ. ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని కోరుకుంటున్నా. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం చాలా విచిత్రమైన పరిస్థితులులున్నాయి. 'మీ అవినీతికి మేం రక్ష... మా దోపిడీకి మీరు రక్ష' అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కలిసి దోచుకుంటున్నాయి. అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకున్న దాఖలాల్లేవు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుంటే నిలదీయకుండా బీఆర్ఎస్ రక్షణ కవచంగా నిలిచింది. ఈ పార్టీల సంగతి ప్రజలు అర్ధం చేసుకోవాలి.

కేటీఆర్ లీగల్ నోటీసులపై... నేను ఏం తప్పు చేప్పిన? సాక్షాత్తు మీ చెల్లెలు కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు కదా? ఆమెకు లీగల్ నోటీసులిస్తారా? రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో పెద్దాయన(కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పారు కదా? ఆ విషయాన్ని కోర్టు ముందుంది. ఆయనకు నోటీసులిస్తావా? అసలు నోటీసులు ఇవ్వాలనుకుంటే కేసీఆర్, ఆయన కొడుకు ఎప్పటికీ జైల్లోనే ఉంటాను. వాళ్లు తిట్టని తిట్లు లేవు. మాట్లాడని బూతుల్లేవు. చేయని తప్పులు లేవు. జరపని అవినీతి లేదు... నోటీసులిస్తే.. ఏం చేయాలో నాకు తెలుసు. అంతకంటే నోటీసులు ఎక్కువ నా దగ్గరున్నాయి

ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర?త్వం లేదు. ఆ నోటీసులకు భయపడే వ్యక్తిత్వం నాది. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం రాజకీయాల్లోకి వచ్చి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి జైలుకు పోయి వచ్చినోడిని.

ఏ గుడికి అంటే ఆ గుడికి నా కుటుంబంతో సహా వస్తా... నువ్వు కూడా నీ భార్యా, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వస్తావా? వచ్చి ఫోన్ ట్యాపింగ్ తో నాకు సంబంధం లేదు? అని ప్రమాణం చేయిస్తావా?... నువ్వు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు నేను, నా కుటుంబ సభ్యులంతా ప్రమాణం చేస్తాం. నీకు ఆలయంపై నమ్మకం లేదంటే మసీదు, చర్చికైనా వెళదాం. ప్రమాణానికి సిద్ధమా? నా సవాల్ కు స్పందించాలని కోరుతున్నా.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం, రోషం ఉంటే ఆ పార్టీని వదిలి బయటకు రావాలి. ఎందుకంటే ఆనాడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుసహా అందరి ఫోన్లను ట్యాప్ చేశారు. అయినా మీరు ఇంకా ఎట్లా బీఆర్ఎస్ లో ఉంటున్నారో అర్ధం కావడం లేదు.

కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చింది. దీనిపై కేబినెట్ లో చర్చ జరిగింది. అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మళ్లీ అసెంబ్లీ పేరుతో కాలయాపన ఎందుకు? అట్లాగే విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై కమిషన్ నివేదిక ఇచ్చింది. మరి దీనిపై కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు? దీనిపై ఎందుకు స్పందించడం లేదు? విద్యుత్ కొనుగోళ్ల అక్రమాల సొమ్ములో వాటా ముట్టింది కాబట్టి దీనిపై నోరు విప్పడం లేదా? ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో మాకు స్పష్టత ఉంది. ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ. ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుంది. అట్లాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించింది. ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశం... ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హెూంశాఖ నిబంధనలకు విరుద్ధం. ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారు. అయినప్పటికీ ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హెూంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్ గా నియమించారు. అట్లాగే జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతోసహా వెల్లడించారు. జడ్జీలకు నోటీసులిచ్చి పిలిచి స్టేట్ మెంట్ రికార్డ్ చేసే అధికారం సిట్ కు ఉందా? అది జరిగే పనికాదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రుల ఫోన్లను కూడా గత ప్రభుత్వం ట్యాప్ చేసింది. ఆ ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయి. ఫోన్ ట్యాప్ నిందితులిచ్చిన కన్ఫెషన్ స్టేట్ మెంట్ లోనూ ఈ వివరాలు వెల్లడించారు. అట్లాంటప్పుడు సీఎంకు నోటీసులిచ్చి విచారణకు రమ్మని ఆదేశించే సాహసం సిట్ చేయగలుగుతుందా? సాధ్యమయ్యే పని కాదు.. పెద్దాయన(కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రధాన నిందితులు రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారు. నాటి డీజీపీ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు చెప్పారు. అయినా ఇంతవరకు వాళ్లకు నోటీసులిచ్చి పిలిచే సాహసం కూడా సిట్ చేయలేకపోతోంది.

కేంద్ర హెూంశాఖ నిబంధనల ప్రకారం... ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి సేకరించిన సమాచారం, డేటాను ప్రతి ఏటా జనవరిలో, జూన్ లో మాత్రమే ధ్వంసం చేయాలి. కానీ కేసీఆర్ ప్రభుత్వం ఆ పని చేయలేదు. ఏళ్ల తరబడి వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేసి ఆ డేటాను భద్రపర్చుకుంది. తమ స్వార్థ ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకుంది. ఎప్పుడైతే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోతుందని సర్వేలు తెలిపాయో... ఓడిపోయినట్లు ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయో... అప్పుడు మాత్రమే అంటే నవంబర్, డిసెంబర్ నెలల్లో మాత్రమే తమ వద్దనున్న డేటాను పూర్తిగా ధ్వసం చేసింది... ఫోన్ ట్యాపింగ్ ద్వారా అనేక వివరాలు సేకరించి వ్యాపారులను, రాజకీయ నాయకులకు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను, సినీ తారలను బెదిరించి వందల కోట్ల రూపాయలను వసూలు చేసినట్లు విచారణ సందర్భంగా బయటపడుతున్నాయి. ఆ డబ్బులు ఎక్కడికి పోయాయి? అనే విషయాలను తేల్చడం సిట్ అధికారుల స్థాయికి మించిన పని. వీటిని ద్రుష్టిలో ఉంచుకునే సీబీఐ, ఈడీ విచారణ జరపాలని కోరుతున్నాం. ఇదే అంశంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు మాత్రమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

### నిఘా వ్యవస్థలపై బండి సంజయ్ కు అవగాహనే లేదు. ఆయన కేంద్ర మంత్రి ఎట్లా అయ్యాడంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ....

అవును.. నీలెక్క కొంపలు ముంచే తెలివి నాకు లేదు. సిగ్గుండాలే. భార్యభర్తల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన నీచులు మీరు. అసలు ఎస్ఐబీ దేని కోసం పనిచేయాలి? మావోయిస్టుల కదలికల కోసం పనిచేయాలి కదా? ఎంతో మంది ఎస్ఐబీ అధికారులు మావోయిస్టుల చేతిలో బలయ్యారని తెలియదా? కానీ మీ ప్రభుత్వంలోని ఎస్ఐబీ ఏం చేసింది? రాజకీయ నాయకుల, వ్యాపారస్తుల, సినిమా యాక్టర్ల ఫోన్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ తో డబ్బులు చేసుకున్నరు. ఎస్ఐబి విషయంలో మీ తెలివి ఇది. అందుకే కదా మీరు బెంగాల్, కర్నాటక రాష్ట్రాల్లో డబ్బులు పంచింది. బెంగాల్ లో మమతా బెనర్జీ వద్దకు పోయి మీ అయ్య డబ్బులు పంచేందుకు సిద్ధమైతే.. మమతా బెనర్జీ మీ అయ్యను గుర్తు పట్టకపోతే ఇబ్బంది పడ్డది నిజం కాదా?... నేను వ్యక్తిగత విషయాలకు పోవద్దని ఆలోచిస్తున్నా... లేకుంటే నీ బండారమంతా బయటపెడతా. నాపైన, మా కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి జైలుకు పెట్టిన మీరా మాట్లాడేది?

### కేంద్రం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు? ఎందుకు విచారణ జరపడం లేదంటూ మీడియా అడిగిన ప్రశ్నకు...

కేంద్ర సంస్థలు నేరుగా ఈ అంశంపై విచారణ జరిపే అవకాశం లేదు. అందుకే కదా సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తోంది. ఇదే విషయంపై హైకోర్టులో బీజేపీ కేసు వేసినం. దాని కోసమే పోరాడుతున్నం కదా? పైగా ఎస్ఐబీ తరపున ప్రభాకర్ రావు మావోయిస్టుల పేరుతో నాతోసహా అనేక మంది నెంబర్లను టెలికమ్యూనికేషన్ కు పంపి ట్యాపింగ్ చేయించారు. కేంద్ర, రాష్ట్రాలు నమ్మకంతో నడుస్తాయి. ఆ నమ్మకంతోనే రాష్ట్రం నుండి పంపిన ఫోన్ నెంబర్ల ట్యాపింగ్ కు టెలికమ్యూనికేషన్ అనుమతి ఇచ్చింది. కేంద్రం అనేక నిధులు రాష్ట్రానికి ఇస్తుంది. అవి సక్రమంగా వినియోగించాల్సిన బాధ్యత రాష్ట్రంపైనే ఉంది. అవినీతి జరిగితే రాష్ట్రమే విచారణ జరిపించాల్సి ఉంటుందే తప్ప కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే వీల్లేదు.

### సిట్ అధికారులపై మీకు నమ్మకం లేదా? అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ...

సిట్ అధికారులపై మాకు నమ్మకం ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం లేదు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళు ,, ఫార్ములా ఈ రేసుసహా అనేక కేసుల్లో విచారణ పేరుతో జాప్యం చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. అందుకే సీబీఐ విచారణ అడుగుతున్నాం. పైగా జడ్జీలను, ముఖ్యమంత్రిని, కేంద్ర శాఖల అధికారులను పిలిచి విచారణ జరిపే అధికారం, ఆ స్థాయి సిట్ కు ఉందా? లేదు కదా? పైగా విచారణను జాప్యం కాకుండా త్వరితగతిన చేయాలి. అది సిట్ తో కాదు. అందుకే సీబీఐ విచారణ అడుగుతున్నాం.

### ఫోన్ ట్యాపింగ్ పై కవితను విచారించాలా? అని అడిగిన ప్రశ్నకు...

ఫోన్ ట్యాపింగ్ విషయంలో కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరుతున్నా. అట్లాగే ఫోన్ ట్యాపింగ్ జరగలేదని హరీష్ రావును ప్రమాణం చేయమనండి చూద్దాం...కేసీఆర్ అరాచకాలవల్ల ఆనాడు రాష్ట్రంలోని సామాన్య ప్రజలు కూడా ఒకరికొకరు వాట్సాప్, సిగ్నల్ ద్వారా మాట్లాడుకునే వాళ్లంటే పరిస్థితి ఎట్లుందో అర్ధం చేసుకోవచ్చు.

## భారీ వర్షాలకు హైదరాబాద్ అస్తవ్యస్తం

దీంతో ఉద్యోగాలు, ఇతరత్రా పనులపై బయటకు వెళ్లినవారికి మొన్నటి రాత్రి కాళ రాత్రి అనే చెప్పాలి. రోడ్డుపై ప్రయాణించిన వారికి పట్టపగలే చుక్కలు కనిపించాయి. గత రెండు మూడేళ్లలో ఈ రేంజ్ వర్షం పడలేదని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ లో క్లౌడ్ బరస్ట్ కావడంతో ఒక్కసారి వర్షం పడింది. ఇక రాజధానిలో నాలాల కెపాసిటీ 2 సెంటీమీటర్ల వర్షం వరకు తట్టుకునేలా ఉన్నాయి. ఇప్పటికీ వాటిని ఎక్స్ పాండ్ చేయలేదు. ఒక మొన్న గురువారం ఒక్కసారిగా అది కూడా కేవలం రెండు గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం నమోదు కావడంతో రోడ్లన్ని నదులను తలపించాయి. ముఖ్యంగా ఆమీర్ పేట మెట్రో కింద బస్సులు మునిగిపోయేంత నీళ్లు చేరాయి. ఒక్క ఆమీర్ పేట మాత్రమే కాదు.. యూసుఫ్ గూడ, జూబ్లీహిల్స్, మలక్ పేట, కందికల్ గేట్, రాజన్నబావి, హైటెక్ సిటీ, ఛత్రినాక, అంబర్ పేట, గాంధీ నగర్, సికింద్రాబాద్ సహా పలు ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఇక బయటకు వాహనాలపై వెల్లిన టూ వీలర్స్ వాళ్లకు చుక్కలు కనిపించాయనే చెప్పాలి. చాలా మంది బండ్ల సైలెన్సర్ లోకి నీళ్లు చేరడంతో బండి ముందుకు పోలేని పరిస్థితులు నెలకున్నాయి. దీంతో కొంత మంది బండ్లను అక్కడే ఒదలేసి ఆటోలను, క్యాబ్ లను ఆశ్రయించి బతుకుజీవుడా అంటూ ఇంటికి చేరారు. సాధారణ రోజుల్లో ఇంటికి చేరుకోవడానికి పట్టే సమయం కన్నా.. మూడు నాలుగు గంటలు సమయం ఎక్కువే పట్టింది.

నిన్న కూడా హైదరాబాద్ లో సరూర్ నగర్ లోని విరాట్ నగర్ లో దాదాపు 8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. అటు సంతోష్ నగర్ లోని ఖలేందర్ నగర్ లో 6.3 సె.మీ వర్షపాతం నమోదు అయింది. ఎల్బీ నగర్, చాంద్రాయణ గుట్ట, కందికల్ గేట్, ఉప్పుగూడ, బేగం బజార్ ప్రాంతాల్లో 3 సెంటీమీటర్ల నుంచి 4.5 సెం.మీ వర్షపాతం నమోదు అయింది. ఇక రాబోయే 4 రోజుల్లో ముఖ్యంగా దక్షిణ తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడబోతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ లో భారీ వర్షాలు కురుసున్నాయి. వర్షాలతో తలెత్తుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం దృష్టి సారించింది. వరద సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అటు కృష్ణ నగర్ వరద ప్రభావిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు మంత్రులు. యూసుఫ్ గూడా సర్కిల్ లోనీ కృష్ణా నగర్ లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి. భారీ వర్షం వచ్చినప్పుడు తమ ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని మంత్రుల దృష్టికి తీసుకొచ్చిన స్థానికులు. ఓ బాధితుడు మంత్రి వివేక్ కాళ్ళు పట్టుకుని తమను ఆదుకోవాలని ప్రాధేయపడ్డాడు. నాలాలు పునః నిర్మాణం ,అభివృద్ధి పనులు, డ్రైనేజీ లో సిల్ట్ తొలగింపు పనులు పూర్తి చేయడానికి అనుమతులు వచ్చాయని స్థానికులకు తెలిపారు మంత్రులు. పనులు జరిగేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా స్థానికులు సహకరించాలనీ కోరారు మంత్రులు.భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారం చేస్తున్నామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాల వలన మూసీ నదికి వరద పోటెత్తుతుంది. మరోవైపు మూసీ నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న హైదరాబాద్ జంట జలాశయాల్లో ఒకటైన హిమాయత్ సాగర్ లో అంతకంతకు నీటి మట్టం పెరుగుతుంది. జలాశయాల్లో నీటిమట్టం పెరగడంతో అప్రమత్తమైన అధికారులు నిన్న నాలుగు గేట్లు ఒక ఫీట్ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఐదో గేట్ కూడా ఎత్తి నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. వరద నీరు హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై నుండి వెళ్తుండడంతో రాకపోకలు నిలిపివేశారు. రాజేంద్రనగర్ నుంచి అప్పా జంక్షన్ వెళ్లేవారు, అప్పా జంక్షన్ నుంచి రాజేంద్రనగర్ వచ్చేవారు బండ్లగూడ, కిస్మత్‌పూర్ బుద్వేల్ నుంచి వెళ్లాలని పోలీసులు సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతాల వద్ద కూడా సెల్ఫీలు దిగడానికి ప్రజలు రావొద్దని పోలీసులు సూచిస్తున్నారు.దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేశారు. చాలా యేళ్ల తర్వాత హిమాయత్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవల్ కు చేరుకుంది. అటు మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. అటు హిమాయత్ సాగర్, మూసీ, ట్యాంక్ బండ్ పరివాహక ప్రాంతాల్లో ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మళ్లీ భారీ వర్షాలు పడితే.. లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు అనాల్సిందే.

## రెండు కేటగిరీలుగా వేతనాలు

శనివారం ఫిల్మ్ ఛాంబర్‌లో యాక్టివ్ ప్రొడ్యూసర్స్ మీడియా సమావేశం నిర్వహించి, తమ ప్రతిపాదనలను వెల్లడించారు. ఈ సమావేశంలో నిర్మాతలు రెండు రకాల వేతన పెంపు విధానాలను ప్రకటించారు. రోజుకు రూ. 2000 లేదా అంతకంటే తక్కువ వేతనం తీసుకునే కార్మికులకు మొదటి ఏడాది 15 శాతం, రెండవ ఏడాది 5 శాతం, మూడవ ఏడాది మరో 5 శాతం చొప్పున వేతనం పెంచడానికి సుముఖత వ్యక్తం చేశారు. అదేవిధంగా, రోజుకు రూ. 1000 లేదా అంతకన్నా తక్కువ వేతనం పొందుతున్న కార్మికులకు మొదటి ఏడాది 20 శాతం, మూడవ ఏడాది 5 శాతం పెంచనున్నట్లు తెలిపారు. అయితే, వీరికి రెండవ ఏడాది వేతన పెంపు ఉండదని స్పష్టం చేశారు. ఈ వేతన పెంపు వెంటనే అమల్లోకి రాదని, దీనికి ఒక ముఖ్యమైన షరతు విధించినట్లు ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ తెలిపారు. నిర్మాతలు ఇప్పటికే ఫెడరేషన్ ముందు ఉంచిన కొన్ని నిబంధనలకు వారు అంగీకారం తెలిపితేనే ఈ కొత్త వేతనాలు అమలవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో బంతి ఫెడరేషన్ కోర్టులోకి వెళ్లినట్లయింది. ఈ మీడియా సమావేశంలో ప్రముఖ నిర్మాతలు విశ్వప్రసాద్, నాగవంశీ, మైత్రీ మూవీ మేకర్స్ నవీన్, సుధాకర్ చెరుకూరి, రాధామోహన్, సాహు గారపాటి, ఎస్.కె.ఎన్, బాపినీడు, చెర్రీ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు టాలీవుడ్ సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంలో తనపై జరుగుతున్న ప్రచారాన్ని మెగాస్టార్ చిరంజీవి తీవ్రంగా ఖండించారు. ఫిలిం ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశంలో, సినీ కార్మికులకు 30 శాతం వేతనాలు పెంపుపై తాను హామీ ఇచ్చినట్టు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఫిలిం ఫెడరేషన్‌కు చెందిన కొందరు సభ్యులు తనను కలిశారనీ... వారి డిమాండ్లకు తాను అంగీకరించి, షూటింగ్స్ త్వరలో ప్రారంభిస్తానని హామీ ఇచ్చాననీ... మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని చిరంజీవి తన ప్రకటనలో తెలిపారు. "నేను ఫెడరేషన్ నుంచి ఎవరినీ కలవలేదు. అసలు వాస్తవాలు వెల్లడించడానికే ఈ ప్రకటన చేస్తున్నాను" అని ఆయన స్పష్టం చేశారు. ఇది మొత్తం పరిశ్రమకు సంబంధించిన సమస్య అని, ఏ ఒక్క వ్యక్తి ఏకపక్షంగా హామీలు ఇచ్చి పరిష్కరించలేరని ఆయన అభిప్రాయపడ్డారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఫిలిం ఛాంబర్ అత్యున్నత సంస్థ అని, ఆ సంస్థ మాత్రమే కార్మిక సంఘాలతో, ఇతర భాగస్వాములతో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారం కనుగొంటుందని చిరంజీవి వివరించారు. అలాంటి పరిష్కారం లభించే వరకు ఇలాంటి నిరాధారమైన, దురుద్దేశపూర్వకమైన ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు. పరిశ్రమలో గందరగోళం సృష్టించే ఇలాంటి కథనాలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చిరంజీవి తన ప్రకటనలో తేల్చిచెప్పారు.

## రాష్ట్ర ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన రాచాల

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 09:**




ప్రేమ ఆప్యాయలతో అన్నా చెల్లెళ్ల బంధం మరింత బలపడాలని కోరుకుంటూ, పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డా.రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు



తెలియజేశారు. శనివారం రాఖీ పండుగను పురస్కరించుకుని రాచాలకు ఆయన సోదరి రాఖీ కట్టి స్వీట్ తినిపించారు ఈ శుభదినం రోజున అందరి ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆరోగ్యంతో గడపాలని రాచాల ఆకాంక్షించారు.

## అన్న చెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ అన్నా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహా నాయక్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 09:**
రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని శనివారం నాడు డాక్టర్ జ్యోతి ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం నరసింహా నాయక్ కి మేడిపల్లి నివాస సముదాయంలో ఆయనకు రాఖీ కట్టారు..ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకుని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. జ్యోతి తనకు సొంత సోదరి అని నరసింహా నాయక్ తన ఆప్యాయతను వ్యక్తం చేశారు..అన్న చెల్లెళ్ల,అక్క తమ్ముళ్ళ అని అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నరసింహా నాయక్ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ం

## రాఖీ పండుగ అనుబంధాన్ని గుర్తుచేసిన టీజీవో జిల్లా అధ్యక్షుడు కృష్ణ యాదవ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 09:**



రాఖీ పండుగ సోదర సోదరీమణుల బంధానికి ప్రతీకగా, బంధాలను మలిచే మణిహారమని టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మన్యబోయిన కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. ఆయన నివాసంలో జరిగిన రాఖీ వేడుకలో అక్కలు భారతి, పుష్పలత, వసంత రేణుకలు సోదరుడికి రాఖీలు కట్టి అనుబంధాన్ని పునరుద్ఘాటించారు. ఈ బంధం ప్రేమ, ఆప్యాయత, పరస్పర విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని, రాఖీ బంధం అక్కతమ్ముళ్లకు లభించిన గొప్ప వరమని అన్నారు. సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందించడంలో ఈ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తుచేశారు.

## రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపిన టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 09:**
పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ టీజీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల బంధం ప్రేమ, ఆప్యాయతలతో మరింత బలపడాలని కోరుతూ, ఈ పండుగ సంతోషం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సోదరుడు తన చెల్లిని రక్షించేందుకు ఇచ్చే మాట, చెల్లెలు అన్నకు చూపే ప్రేమ ఈ పండుగ సారాంశమని చెప్పారు. సమాజంలో మహిళల గౌరవం, రక్షణ, సమాన హక్కుల కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుటుంబాల్లో సంతోషం, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు

## ఆత్మీయత.. అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

**- బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు**



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 09:**
ఆత్మీయత... అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. శనివారం హైదరాబాద్ లో తన కుటుంబ సభ్యులతో రక్షా బంధన్ పవిత్ర పండుగను ఘనంగా మరియు సాంప్రదాయ పద్ధతిలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పవిత్ర రాఖీలు కట్టడం, స్వీట్లు మార్పిడి చేసుకోవడం మరియు ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగింది, ఇది సోదరులు భరత్. నీలేష్. ధనుష్, నరేష్, మరియు వాణి శ్రీ, దీక్షిత, ఆరాదయ, సోదరీమణుల మధ్య ప్రేమ మరియు రక్షణ బంధాన్ని సూచిస్తుంది. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలను కాపాడుకోవడం మరియు కుటుంబ విలువలను బలోపేతం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పౌరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐక్యత, ఆప్యాయత మరియు సాంస్కృతిక వారసత్వం పట్ల గౌరవంతో పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు.

## ఆరుట్ల గ్రామంలో అన్నయ్య మాధగోని జంగయ్య గౌడ్ కు రాఖి కట్టిన బండ లేమూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ హన్మంతుల సంతోష

**మంచాల వెలుతురు ఆగస్టు 9:**



మంచాల మండలం రక్ష బందన్ సందర్భంగా ఆరుట్ల గ్రామంలో అన్నయ్య మాధగోని జంగయ్య గౌడ్ కు రాఖి కట్టి అభిమానం చాటుకున్న బండ లేమూర్ మాజీ ఎంపీటీసీ హన్మంతుల సంతోష ఈసందర్భంగా జంగయ్య గౌడ్ మాట్లాడుతూ అన్న చెల్లెలు అనుబంధం జీవితాంతం కలిసి ఉండాలి ఎకష్టం వచ్చిన అన్నయ్య చెల్లెలుకు తోడుగా ఉంటూ అండగా ఉండాలి అందుకే ఎప్పట్టికి మార్చి పోకుండా గుర్తు ఉండేలా ప్రతి ఏడాది రక్ష బంధన్ సందర్భంగా రాఖి కట్టి అన్నయ్య మీద చెల్లెలు అభి మ నం చూపిస్తుంది ఎల్లప్పుడూ ఇలానే కలిసి ఉండాలి అని కోరుకుంటారు అన్నారు

## EWS 10%రిజర్వేషన్ల పై విద్యార్థులు నిరుద్యోగులు యూనివర్సిటీలు శివమెత్తాలి

### - డా. అవ్వార్ వేణు కుమార్

**స్టేట్ కోఆర్డినేటర్ -బీసీ ఇంటలెక్చువల్ ఫోరం**

**బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులకు - రేపటి రోజున బీసీలే మరణ శాసనం విధిస్తారు**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 09:**
బీసీ రిజర్వేషన్ల విషయానికొస్తే సుప్రీంకోర్టు 50% సీలింగ్ దాటడానికి వీల్లేదని ,సుప్రీం కోర్ట్ నిబంధన అని చెప్తున్నారు . కానీ అగ్రకులాలు ఏ జనాభా ప్రాతిపదికన 2019 మోడీ ప్రభుత్వం 10% రిజర్వేషన్లు వారం రోజుల్లో పార్లమెంటు ద్వారా రాజ్యసభ, లోక సభ ఆమోదం,తర్వాత రాష్ట్రపతి గెజిట్ ప్రచురణ ఎలా జరిగింది. EWS 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయుటకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి పెట్టి అమలు చేయించుకున్నారు . కానీ 78 సంవత్సరాలుగా కాకా -కాలేకర్ కమీషన్ నివేదిక ,మండల్ -కమిషన్ సిఫారసులు అమలు కొరకు అనేక పోరాటాలు, దేశ వ్యాప్తంగా బలమైన రిజర్వేషన్ ఉద్యమం నడిచిన, నిరంతరం మేధావులు, బీసీ ఉద్యమాలు, అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న, ప్రభుత్వాలు బీసీలను కనీసం మనుషులుగా చూడలేకపోతున్నారు. భారతదేశం 1947లో స్వాతంత్రం పొందింది. ప్రజాస్వామ్యంలో మెజార్టీగా ఉన్న బీసీ ప్రజానీకానికి విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు లేక మొదటి -రెండు- మూడు జనరేషన్లో విద్యావేత్తలను, రాజకీయ నాయకులను, ఉద్యోగాలు, ఉన్నత ఉద్యోగాలు వేలాదిమందిని బీసీ సమాజం కోల్పోతూనే ఉన్నది. మూల్గే నక్కపై తాడిపండు పడ్డ చందంగా భారత ప్రభుత్వం 10% జనాభా లేకున్నా, ముఖ్యంగా ఎవరూ వచ్చి అడగకున్నా ,ధర్నాలు చేయకున్నా 10% EWS రిజర్వేషన్ ప్రవేశపెట్టి, మరో రకంగా,మొత్తం భవిష్యత్ బీసీ సమాజాన్ని విద్యార్థి,నిరుద్యోగ యువతరాన్ని అంధకారంలోకి నెట్టివేసింది. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు IAS రిటైర్డ్ మరియు వారి కోర్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ, 42 శాతం రిజర్వేషన్లు అనేవి కోర్టుల్లో నిలబడవు, న్యాయపరమైన సమస్యలు వస్తాయి. కృష్ణమూర్తి VS యూనియన్ ఆఫ్ ఆఫ్ ఇండియా -2010, మరియు వికాస్ కిషన్ రావు గవాల్కర్ కేస్ మహారాష్ట్ర -2022 రిజర్వేషన్లు 50% దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని , ఈ మధ్యకాలంలో బీహార్ కుల గణన తో 65%శాతం రిజర్వేషన్లు పెంచుకుంటే పాట్నా హైకోర్టు కొట్టివేసిన అనుభవం ఉన్నదని తెలియజేసినారు. నిరంతరం బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం విడమర్చి, లెక్కలతో, శాస్త్రీయమైన ఆధారాలతో చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ ఒంటెద్దు పోకడతో పోయింది . రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం డిమాండ్ చేసింది. ఆనాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు గారిని తమిళనాడు ముఖ్యమంత్రి కీర్తిశేషులు శ్రీమతి జయలలిత గారు బీసీల రిజర్వేషన్ అనివార్యమైనప్పుడు 50% పెంచుటకు తను పోషించిన పాత్ర తరహాలో రేవంత్ రెడ్డి గారు నిర్వహించాలని BCIF ముక్తకంఠంతో చెప్పింది .చిట్టచివరికి రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే 22 %శాతం ఆర్డినెన్స్ తో వెళుతుందని నిర్ధారణకు వచ్చినది. అంతేకాకుండా పార్టీ పరంగా రిజర్వేషన్లు అమలు చేయడానికి బీసీలకు ఆశ చూపుతుంది.

**తస్మాత్ జాగ్రత్త బీసీలారా !**

రేవంత్ రెడ్డి వివిధ రాజకీయ పాఠశాలలలో నేర్చుకున్న పాఠాలను బలంగా ఒంటినిండా పెట్టుకుని , బిసి బిల్లు పై మూడు నెలలు గడిచిన ముఖ్యమంత్రి గా బాధ్యతాయుతమైన పాత్ర పోషించకుండా, బీసీలను, బీసీ సంఘాల మరిపించడానికి, బలహీనపరచడానికి ఢిల్లీ టూర్ చాకచక్యంతో తీసుకువెళ్లి,బీసీల ను మరొక్కసారి మోసానికి గురి చేశారు . ఒకవేళ వారి అధిష్టానానికి బీసీ లు-సామాజిక న్యాయం పై చిత్తశుద్ధి ఉంటే రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కర్గే, ప్రియాంక గాంధీ గారు సభకు హాజరు కావాలి. 78 సంవత్సరాలుగా బీసీలను కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ రిజర్వేషన్ల పేరుతో,ఆర్డినెన్స్ ల పేరుతో మోసం చేసుకుంటూనే వస్తున్నారు. భవిష్యత్తులో బీసీలే ఈ పార్టీలకు, రిజర్వేషన్ వ్యతిరేకులకు మరణ శాసనం విధిస్తారు. రేపటి బహుజన రాజ్యాధికారం కోసం బీసీలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనది.

**జై బీసీ**
**జై పూలే**
**జై సావిత్రి**
**జై అంబేద్కర్**
**జై భారత రాజ్యాంగం**

## రెవరెండ్ బ్రదర్ షాజాహన్ ఆంటోనీ విద్యా వ్యాప్తికి చేసిన కృషి మరువలేనిది

### -ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 09:**
లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో విద్యాభివృద్ధికి బ్రదర్ షాజాహన్ ఆంటోనీ అందించిన సేవలు మరువలేనివని చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జూల్ఫికర్ అలీ, మాజీ హోంమంత్రి మెహమూద్ అలీ లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలోని ఆడిటోరియంలో మౌంట్ ఫోర్ట్ బ్రదర్ ఆఫ్ సెంట్ గాబ్రియల్ ( పూణే ప్రావిన్స్) కు, ప్రావిన్షియల్ సుపీరియల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా బ్రదర్స్ షాజాహన్ ఆంటోనీ కి అభినందన సభ నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మీర్ జుల్ఫీ కార్ అలీ, మాజీ హోంమంత్రి మెహమూద్ అలీ, మాజీ సుపీరియర్ జర్నర్ బ్రదర్ జాన్ కల్లారకల్ , శిల్పావళి, అరుణ బహుగుణ, అజయ్ మిశ్రా, డాక్టర్ ఆశిష్ చౌహాన్ లు ముఖ్య అతిథులుగా హాజరై బ్రదర్స్ షాజహాన్ ఆంటోని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రదర్స్ షాజహాన్ ఆంటోనీ పాఠశాల అభివృద్ధి కోసం, విద్యాభివృద్ధి కోసం, నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ, పాఠశాల కీర్తి ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారని వారు కొనియాడారు. అనంతరం, విద్యా రాజకీయ సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బ్రదర్ షాజహాన్ ఆంటోనీ ని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ ఆంటోనీ పి. వైస్ ప్రిన్సిపల్, పోలి డిసౌ జా, ఫైనాన్షియల్ అడ్మినిస్ట్రేటర్, రేవరేండ్లు బ్రదర్ జాకబ్, ఉపాధ్యాయులు, సంపత్ కుమార్, అజిత్ కుమార్, బి బ్రిడ్జి మోహన్, బాల్ రెడ్డి, రమేష్, శ్రీధర్, కేజియా, అస్రా,నీరజ, పద్మిని, తదితరులు, పాల్గొని బ్రదర్ షాజానాంటోనికి పూల బొకేతో శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## పిల్లల మానసిక ఆరోగ్యంపై తల్లి తండ్రులకు అవగాహన సదస్సు






**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 09:**
శనివారం రోజున హైదరాబాద్, పురని హవేలీ లోని ఫోకస్ హై స్కూల్ లో తెలుగు అసోసియేషన్ అఫ్ క్లినికల్ సైకాలాజిస్ట్స్ ఆధ్వర్యంలో పిల్లల మానసిక ఆరోగ్యంపై తల్లి తండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లలలో వచ్చే మానసిక సమస్యలు ఆటిజం, ఎ.డి.హెచ్.డి, డెవలప్మెంటలు డిలే,ఇంటిలెక్చువల్ డిసబిలిటి, మరియు స్పెసిఫిక్ లెర్నింగ్ డిసార్డర్స్ గురించి వివరించారు. ఇలాంటి సమస్యలు వున్న పిల్లలను సరి అయిన సమయంలో గుర్తించి వారికి తగిన పరీక్షలు చేసి ఎలాంటి థెరపీస్ తీసుకోవాలో అవగాహన కల్పించారు. మరియు మెంటల్ హెల్త్ యాక్ట్స్, చట్టాలు,పిల్లలకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు, గురించి వాటిని ఎలా పొందాలో, డిసబిలిటి సర్టిఫికెట్ని ఎలా తీసుకోవాలి, పిల్లలకు వచ్చే పెన్షన్ ఎలా పొందాలి అనే అవగాహన కల్పించారు, చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్లలో జరిగే మోసాల పట్ల ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సదస్సులో తెలుగు అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ సైకాలాజిస్ట్స్ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ప్రెసిడెంట్ డా.మహేశ్ సంగ, వైస్ ప్రెసిడెంట్ డా.శ్రీనివాస్ నాయుడు కూటాల, ట్రేసరర్ డా. అల్తాఫ్ మరియు స్కూల్ యాజమాన్యం సయ్యద్ ఫాతిమా, మూర్తజ పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో కూరగాయల మార్కెట్ ను పరిశీలించిన నాయకులు

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంచాల సహకార సంఘం చైర్మన్ హన్మంత్ రెడ్డికి ధన్యవాదాలు**

**- ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్**



**మంచాల వెలుతురు ఆగస్టు 9:**
మంచాల మండల ఆరుట్ల గ్రామంలో రైతుల కోసం మంచాల సహకారం సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కూరగాయలు మార్కెట్ నిర్మాణం పనులను పరిశీలించిన ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ ఆరుట్ల మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్ ముదిరాజ్ ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ఆరుట్ల గ్రామంలో రోడ్ల పైన కూరగాయలు అమ్ముకుంటూ ఎడకు వానకు నాన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు శనివారం అంగడి రోజు ట్రాఫిక్ ఇబ్బందులతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు ఈసమస్యలు అన్ని దృష్టిలో పెట్టుకొని మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి రైతుల సమస్యలు తెలుసుకొని ఒక ప్రణాళిక సిద్ధంచేసి ఆరుట్ల సొసైటి స్థలంలోనే రైతుల కోసం కూరగాయల మార్కెట్ నిర్మాణం చేయాలని పాలక వర్గంసభ్యులతో చర్చించి నిర్ణ యంతీసుకొని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మార్కెట్ నిర్మాణం చేయటం హర్షణీయంఅన్నారురైతులకు శుభపరిణామం అన్నారు ఆరుట్ల గ్రామంలో మార్కెట్ నిర్మాణం పనులు పూర్తి అయి ప్రారంభం అయితే ఈ ప్రాంతంలో లోనే పెద్ద కూరగాయల మార్కెట్ అవుతుంది అన్నారు మార్కెట్ నిర్మాణానికి సహకరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెదిరె రమణ రెడ్డి అంతటి రాజు గౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ యండి గాలబ్ యండి బాబు దాసర మోని ప్రభు ముదిరాజ్ యండి అశ్రాఫ్ యండి షకేర్ కాసుల జంగయ్య పూజారి ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు



శనివారం రోజున రాఖీ పౌర్ణమి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని మెల్కోటి పార్క్ లో డివిజన్లో ఉన్నవారికి మరియు వాకర్స్ కి రాఖీ కట్టి వాళ్లకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు మరియు వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 09:**



## మంచాల నూతన ఏపిఎం అధికారి గా నారని శేఖర్ గౌడ్

**- సన్మానించిన మంచాల గ్రామ వికలాంగుల సంఘం సభ్యులు**



**మంచాల వెలుతురు ఆగస్టు 09:**
మంచాల మండలం నూతన ఏపిఎం అధికారిగా విధుల్లో చేరిన నారని శేఖర్ గౌడ్ మేడ్చల్ నుండి బదిలి అయి మంచాల కు వచ్చిన శేఖర్ గౌడ్ ఇక్కడ పని చేసిన శోభ మాడుగుల మండలంకు బదిలి అయినారు మంచాల మండలం నూతనంగా విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టిన ఏపిఎం శేఖర్ గౌడ్ ను మర్యాద పూర్వకంగాకలిసి ఘనంగా సన్మానించిన మంచాల గ్రామ వికలాంగుల సంఘం అధ్యక్షుడు కల్లె మల్లయ్య మంచాల మాజీ కో ఆప్షన్ సభ్యుడు అశ్వాల బాల్ రాజ్ వికలాంగుల సంఘం సభ్యులు చీర సత్తయ్య కొనల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదానికి గురైన రక్షణ విమానం

**ముంబై, ఆగస్టు9( వెలుతురు):**
మహారాష్ట్రలో ప్రమాదం చోటు చేసుకుంది. పూణె జిల్లాలోని బారామతి విమానాశ్రయం సమీపంలో శనివారం ఉదయం ఓ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. అయితే, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో శిక్షణ విమానం గాల్లో ఉండగా అందులోని టైర్లలో ఒకటి దెబ్బతిన్నట్లు పైలట్ గుర్తించారు. దీంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే ల్యాండింగ్ తర్వాత ముందు చక్రం ఊడిపోయింది. దీంతో విమానం ట్యాక్సీవే నుంచి అదుపుతప్పి ఎయిర్‌పోర్ట్ అవతలివైపుకు దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని చెప్పారు. ఈ ప్రమాదం నుంచి పైలట్ సురక్షితంగా బయటపడ్డట్లు వివరించారు.



ఆదిలాబాద్ పట్టణం రవీంద్ర నగర్ లో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క. నిత్య పవర్, శ్రేయస్ పవర్
**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 09:**

## 11 న వరంగల్ లో జరుగు పాదయాత్రలో జయప్రదం చేద్దాం

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 09**

రామన్నపేట పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఆగస్టు 11న వరంగల్ లో జరుగు పాదయాత్ర కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ కోరారు. సమావేశం నిర్వహించి మాట్లాడారు ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా,ఉద్యమకారులకు 25 వేల పెన్షన్ తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆగస్టు 11న వరంగల్లో జరుగు ఆత్మ గౌరవ పాదయాత్రను పార్టీలకు అతీతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకులు గంగాపురం యాదయ్య ఉపసర్పంచ్, బీసీ నాయకులు కోనూరు శ్రీనివాస్, నర్ర అండాలు, మండల అధ్యక్షులు నోముల శంకర్ ,బెడుద లింగస్వామి, పెండెం రవి, ఎండి లతీఫ్ బాయ్, అరిగే బాలయ్య, ఎండి జానీ, నర్ర రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కామ్రేడ్ రెబ్బాస్ రాములు.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 09**



రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, రామన్నపేట నియోజకవర్గం సాధన సమితి గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం రాఖీ పండుగని పురస్కరించుకొని రామన్నపేట పట్టణంలోని స్వగృహంలో తన సోదరి ఆవుల కళమ్మ రాఖీ కట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నదమ్ముల అక్కచెల్లెళ్ల మధ్య ఉన్న పవిత్రమైన అనుబంధానికి అద్దం పడుతుందని అన్నారు. ఈరోజు సోదరీ తన సోదరుడికి మణి కట్టుకు రాఖీ కట్టి తన ప్రేమను, రక్షణను కోరుతుందని, అందుకు ప్రతి సోదరుడు తన సోదరుని జీవితాంతం రక్షిస్తానని వాగ్దానం చేస్తారని తెలిపారు. మహిళలకు ఎప్పుడు మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి..

**- ఆడ బిడ్డ లతో సందడిగా గ్రామాలు.**



**ఇనుగుర్తి / నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 9:**



సోదర,సోదరీమణులు ఆప్యాయ అనురాగాలతో రాఖీ పౌర్ణమి పండుగ ను శనివారం మానుకోట జిల్లా నెల్లికుదురు ఇనుగుర్తి మండలాలతో పాటు వివిధ గ్రామాలలో జరుపుకున్నారు. అక్క చెల్లెల్లు ఎంత దూరంలో ఉన్నప్పటికీ తమ అన్న తమ్ములకు రాఖీ కట్టి ప్రేమానురాగాలు రక్షణ పొందాలని తమ తమ పుట్టిళ్లకు పచ్చి రాఖీలు కట్టారు. దీంతో సోదరులు తమతోబుట్టువులకు వస్త్రాలు,కానుకలు బహుకరించి ఆత్మీయత చాటుకున్నారు. ఆడబిడ్డలతో ఆయా గ్రామాలు సందడిగా మారాయి.

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, చామల కిరణ్ కుమార్ రెడ్డికి రాఖీ కట్టిన మాజీ ఎంపిటిసి వనం హర్షిని, చంద్రశేఖర్.

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 09**





హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అలాగే భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామాల కిరణ్ కుమార్ రెడ్డి కి రాఖీ కట్టిన మాజి ఎంపీటీసీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ అనంతరం వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# చిన్ననాగారంలో కార్డెన్ సెర్చ్ సక్సెస్

**- బెల్లం,పానకం,గుడుంబా, మద్యం,బైక్ లు స్వాధీనం**

**- స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేలా సహకరించాలి..**

**- డిఎస్పి క్రిష్ణ కిషోర్.**



**ఇనుగుర్తి / నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 9 :**

మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం,నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్ననాగారంలో జిల్లా ఎస్పీ




సుధీర్ రాంనా థ్ కేకన్ ఆదేశాల మేరకు డిఎస్పి క్రిష్ణ కిషోర్ నేతృత్వంలో శనివారం ఉదయం నిర్వహించిన కార్డెన్ సెర్చ్ సక్సెస్ అయింది.ఆపరేషన్ లో తొర్రూర్ సిఐ గణేష్, స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు, దంతాలపల్లి,నర్సింహుల పేట,పెద్ద వంగర ఎస్సైలు రాజు,సురేష్, క్రాంతి కుమార్ లతోపాటు 60 మంది పోలీసులు పాల్గొన్నారు.4 క్వింటాళ్ల బెల్లం, 4 ముద్దుబిడ్డ,4,000 లీటర్ల బెల్లం పానకం, 20 లీటర్ల సారాయి, రూ.20వేల విలువగల బ్రాందీ,బీరు బాటిల్స్, 22 పత్రాలు లేని బైకులు ఆపరేషన్ లో స్వాధీనం చేసుకున్నారు.అనంతరం డిఎస్పి క్రిష్ణ కిషోర్ మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా శాంతియుతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. అక్రమ చర్యలు కనిపిస్తే సమాచారం అందించాలని పౌరులకు సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని షాపులు,ఇండ్ల ముందు వీధుల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు.గంజాయి,పొగాకు,ఐడి లిక్కర్ ఆరోగ్యాన్ని,కుటుంబ శాంతిని దెబ్బతీస్తాయని వీటిని వాడే వారిపై చర్య తీసుకుంటామన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,మోసాలకు పాల్పడితే 1930 కి కాల్ చేయాలని సూచించారు.పోలీసులు ప్రజల భద్రత కోసం కృషి చేస్తారని, పౌరులు సైతం చట్టాలను పాటిస్తూ నేర రహిత సమాజానికి సహకరించాలని కోరారు.

## రాఖీ పండుగ అనురాగానికి, ఆత్మీయతకు ప్రతీక

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

**మిర్యాలగూడ వెలుతురు ఆగస్టు 09:**





రాఖీ పండగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న పవిత్రమైన బంధాన్ని చాటి చెప్పే ఒక ముఖ్యమైన పండుగ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.రాఖీ పండుగ సందర్భంగా బీసీ నేత లింగంగౌడ్ కు అతని సోదరిమణులు మంగమ్మ, నాగమణి లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండగను భారత దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకుంటారు. పురాణాల ప్రకారం “రాఖీ” అంటే రక్షణ బంధం అని అర్థం. ఈ రోజున సోదరి తన సోదరుడి మణికట్టుకు రాఖీ కట్టి, అతని జీవితంలో విజయం, ఆనందం, దీర్ఘాయువు ఉండాలని అక్కా చెల్లెమ్మలు ప్రార్థిస్తారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన రోజున మీ సోదరులు కూడా బాగుండాలని కోరుకుంటూ వారికిలా శుభాకాంక్షలను తెలియజేయడం జరుగుతుంది .

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 09:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి యూత్ కాంగ్రెస్ జెండాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు హర్షవర్ధన్ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జహీరాబాద్, మొగడంపల్లి మండల అధ్యక్షులు సుభాష్ యాదవ్,సునీల్, ఎన్ఎస్యూఐ అసెంబ్లీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లా.ప్రతాప్ రెడ్డి, రాజు నాయక్, జహీర్ అరబ్బీ, సాయి తేజ గౌడ్, మోహీన్, కార్తీక్, దత్తు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

**- జహీరాబాద్ బీజేవైఎమ్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 09:**



అన్నా చెల్లెల్ల బంధం, అక్కా తమ్ముళ్ళ అనుబంధం, ఈ సృష్టిలో పవిత్రమైనది, ప్రపంచంలో దేనితో పోల్చలేనిదని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బీజేవైఎమ్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ నరేష్ పాటిల్ అభివర్ణించారు. శనివారం రక్ష బంధన్ సందర్భంగా వారు తమ చెల్లితో రాఖి కట్టించుకొని రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ....రక్త సంబంధాలను దూరం చేసుకోకండి.. రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకోండి.. అన్న చెల్లెల్ల బంధం, అక్కా తమ్ముళ్ళ అనుబంధం, ఈ సృష్టిలో పవిత్రమైనది, ప్రపంచంలో దేనితో పోల్చలేనిది.. కాలం మారుతున్నా కొద్దీ మానవ వీలువలు, మంటకలుస్తున్నాయి.. డబ్బు కోసం,ఆస్తుల కోసం తొడబుట్టిన అక్కా చెల్లలను దూరం చేసుకుంటు న్నారు.. క్షనిక ఆవేశంలో అన్న కొట్టిండని, తమ్ముడు తిట్టిండని, అ ఇంటి ఆడబిడ్డలు అలిగిపోయి శాశ్వతంగా కుటుంబాలకు దూరంగా బ్రతుకుతు న్నారు.. ఈ రాఖీ పండుగ సందర్భంగా అక్కా, చెల్లమ్మలు మనసు మార్చుకొని.. అన్న చేతికి రాఖి కట్టెందుకు, తమ్ముడు మీద ప్రేమ చూపెందుకు అక్కా చెల్లలు వస్తారని ఆశిద్దాం.. బంధాలు, బంధుత్వాలు బలంగా ఉంటేనే భావితరాలు మనల్ని గుర్తుంచుకుంటాయి.. పవిత్రమైన అన్నా, చెల్లల్ల అనురాగం అక్కా తమ్ముళ్ల మమకారమే ఈ రక్ష బంధన్.. అని వారు ఒక సందేశం ఇచ్చారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్



**వెలుతురు, కల్వకుర్తి 09 ఆగస్టు:**

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ సోదర సోదరీమణులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరి రామేశ్వరమ్మ కుమార్తె సరళ ఎమ్మెల్యేకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సోదర, సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారులు దుర్గా ప్రసాద్ రెడ్డి, కృష్ణవంశీధర్ రెడ్డి ఉన్నారు.

## రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి..

**- ఎం.ఎ.వో లు మహేందర్,యాస్మిన్**



**ఇనుగుర్తి / నెల్లికుదురు వెలుతురు ఆగస్టు 9:**

భూభారతి పోర్టల్ ద్వారా 5 జూన్ 2025వరకు కొత్తగా పట్టా పాస్ బుక్ లు( రెవెన్యూ పట్టా,ఆర్వో ఎఫ్ ఆర్ పట్ట )పొందిన ఇనుగుర్తి,నెల్లికుదురు మండలాలకు చెందిన రైతులు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ మండలాల వ్యవసాయాధికారులు భూక్య మహేందర్,షేక్ యాస్మిన్ శనివారం వేర్వేరు ప్రకటనలలో రైతులకు సూచించారు.ఈనెల 12 వరకు గడువు ఉన్నట్లు తెలిపారు.14-8-1966 నుంచి14-8-2007 సంవత్సరాల మధ్య జన్మించి 18 సం.ల నుంచి 59 సం.ల వయస్సు గల రైతులు అర్హులని పేర్కొన్నారు. గతంలో భీమా కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు తిరిగి చేసుకోవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్చుకునే అవకాశం సైతం ఉందన్నారు.దరఖాస్తు చేసుకునేవారు అప్లికేషన్ ఫారం,పట్టా పాస్ బుక్,రైతు,నామిని ఆధార్ కార్డులతో క్లస్టర్ ఏఈఓ లను సంప్రదించాలని సూచించారు.

## రాఖీ పండుగ పేరుతో ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్న ఆర్టీసీ

**- ప్రత్యేక బస్సుల పేరుతో జేబులు గుల్ల చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం**




**మిర్యాలగూడ వెలుతురు ఆగస్టు 09:**

సొంతుళ్లకు వెళ్ళే ప్రయాణికుల నుంచి ఆర్టీసీ యంత్రాంగం రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్న పేరుతో 30 శాతం నుంచి 40 శాతం వరకు అధిక ఛార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికుల జేబులు గుల్ల చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ కు 330 రూపాయలు ఉన్న బస్ చార్జీలు ఈరోజు పండుగ పేరుతో 430 రూపాయలు వసూలు చేస్తూ ప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తున్నారూ ఎవరైనా ఆర్టీసీ సిబ్బందిని అడిగితే స్పెషల్ బస్సులు అని చెప్పి దాటా వేస్తున్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**మునుగోడు,ఆగస్టు 9(వెలుతురు):**

సోదర సోదరీమణుల మధ్య ప్రేమ,ఆప్యాయతల కు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను మండలం లోని ప్రజలంతా సోమవారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు.ప్రతి ఇంట్లో సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆప్యాయతను చాటారు. యువతులు, మహిళల సందడితో ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది.రాఖీ పండుగ సందర్భంగా కాలనీలు, రహదారులు సందడిగా మారాయి.చిన్నారులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆనందం పంచుకున్నారు.

## బి సి గురుకులాలకి ఫ్యాన్లు,లైట్లు అందజేత





**మునుగోడు, ఆగస్ట్ 9 (వెలుతురు):**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి,కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి జన్మదినం,యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవం తో పాటు యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి సోదరి ప్రశాంతి జన్మదినం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని కమ్మ గూడెం మహాత్మ జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం, బోడంగిపర్తి లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర విద్యాలయాలకు యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి తన సొంత నిధులు రూ.40,000/- లతో 20 సీలింగ్ ఫ్యాన్లు, 20 ఎల్ ఈ డి ట్యూబ్ లైట్లు,20 ఛార్జింగ్ లైట్లు అందజేశారు.ఈ సందర్భంగా బాలికల విద్యాలయంలో విద్యార్థినులు పలువురు నాయకులకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. బోడంగిపర్తి పాఠశాల విద్యార్థులు కేక్ కట్ చేసి కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రాము యాదవ్,మండల మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి అన్వర్,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ,మండల యూత్ అధ్యక్షుడు బెల్లి పూర్ణచందు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెరుకుపల్లి వెంకన్న, జనిగల ముత్యాలు, కూరపాటి సాగర్,మార్నేని గ్రేగోరి, తీర్పారి ఆంజనేయులు, తిగుల్ల స్వామి,నక్క వెంకన్న,దుబ్బ ప్రభాకర్, ఈద పవన్,కట్కూరి మహేష్,లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ

**- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 09:** రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ లకు ఓం శాంతి ప్రతినిదులు ఉష బహేంజి రాఖీల ను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి రూపం రాఖీ పండుగ అని, అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ళ అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ వారు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కి రాఖీ కట్టిన మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 09:**
సోదర, సోదరిమణుల ప్రేమకు ప్రతిరూపకంగా జరుపుకునే రాఖీ పౌర్ణమి శుభసందర్భంగా శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖామాత్యులు తన్నీరు హరీష్ రావు కి హైదరాబాద్ లోని వారి నివాసంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు స్వప్నభాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి " రాఖీ పౌర్ణమి " శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు జడ్పిటిసి దంపతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిచారేగడి సహకార బ్యాంక్ చైర్ పర్సన్ స్రవంతి అరవింద్ రెడ్డి, మాజీ మునిపల్లి జడ్పీటీసీ సభ్యులు మీనాక్షి సాయికుమార్, సునీత మనోహర్ గౌడ్, సాయి ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ పౌర్ణమి సందర్భంగా గాయత్రి మాతకు పూజాదికాలు...



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 09:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రావణి ఉపా కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాడు శ్రావణ పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని హనుమాన్ మందిర్లో ఉపాకర్మ శ్రావణి సందర్భంగా జంధ్యాలు వేసుకునే కార్యక్రమాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేద పండితుల సమక్షంలో, మంత్రోచ్చారణతో శాస్త్ర యుక్తంగా పెద్దలు, యువకులు, చిన్నారులు అందరు దేవత లకు, మునులకు, పితృ దేవతలకు తర్పణాలు వదిలారు. గాయత్రి మాతకు పూజాదికాలు చేశారు. అనంతరం మంత్రోచ్చారణ మధ్య నూతన జంధ్యాలు వేసుకోన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్ రావు, శ్రీనివాస్ జోషి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారికి రాఖీ కట్టిన ఇందిరా శోభన్





**పటాన్‌చెరు వెలుతురు ఆగష్టు 09:** రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు ఇందిరా శోభన్, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి నివాసానికి విచ్చేసి, రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ, "రక్షాబంధన్ పండుగ సోదర%-%సోదరీమణుల మధ్య ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీకని, ఈ బంధం సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, ఐక్యతను పెంపొందిస్తుంది" అని తెలిపారు.

## జహీరాబాద్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి..

**- ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం డిమాండ్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 09:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం మున్సిపాలిటీలో అయిదు గ్రామ పంచాయతీల విలీనంతో పట్టణ విస్తీర్ణం బాగా పెరిగి పోయిందని ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జహీరాబాద్ పట్టణంలో షాపింగ్ మాల్ లు బాగా పెరిగిపోయి పెద్ద వాణిజ్య కేంద్రంగా తయారైందని అన్నారు. దింతో ప్రజలు ఏది కోనాలన్న పట్టణానికి రావాల్సిందేనని పేర్కొన్నారు. చుట్టూ ప్రక్కల పరిశ్రమలు విస్తరించడం జహీరాబాద్ పట్టణం అంతర్ రాష్ట్ర కేంద్రం, ప్రజలు ఎక్కడికి వెళ్లాలన్న పట్టణం మీదుగానే ప్రయాణిస్తుంటారని, పట్టణంలో ఎక్కడ చూసిన రోడ్లన్నీ వాహనాలతో రద్దీగా ఉంటున్నాయని పేర్కొన్నారు. దింతో రోడ్లపై వాహనాలు ఎక్కడా పడితే అక్కడ నిలిపి వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. అదేవిదంగా వాహనదారులు ఎక్కడ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదని, దింతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. జహీరాబాద్ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నో సార్లు కోరడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ అవస్థలను గుర్తించి ప్రజల సౌకర్యార్థం పట్టణంలో వెంటనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను నియంత్రించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు వరం

**-భాజపా తూప్రాన్ మండల రూరల్ అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్.**

**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :**
బిజెపి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన "ఇంటింటికి బిజెపి – ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు" అనే నినాదంతో ఈ రోజు తూప్రాన్ మండల రూరల్ అధ్యక్షులు పిట్ల పోచయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో గుండ్రెడ్డిపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అదేక్రమంలో కేంద్రంని మోదీ సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల బీజేపీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అంబటి మహేష్ యాదవ్, శక్తి కేంద్రం





ఇంచార్జ్ కుంట రాజు ముదిరాజ్, ఎలక్షన్ , గుండ్రెడీ పల్లి బూత్ అధ్యక్షులు మహేష్ పటేల్, పెంట రెడ్డి, రాజ్ కుమార్, వంశీ, సందీప్, సదా నందం తదితరులు పాల్గొన్నారు

## ఎన్నేండ్లయినా చెరిగిపోని బంధం అన్నా చెల్లెళ్ల అనుబంధం అంతటి గొప్ప అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ.. .

**- రక్తం పంచుకుని పుట్టకున్నా అక్కాచెల్లి అని ఆప్యాయంగా పిలిచే ఈ బంధానికి కుల మత బేధాలు లేవు...**

**- పిట్ల పోచయ్య ముదిరాజ్**



**మెదక్ తూప్రాన్ (వెలుతురు ) ఆగష్టు 09 :**

రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని బిజెపి తూప్రాన్ మండల అధ్యక్షులు పోచయ్య ముదిరాజ్ తన నివాసంలో ఇంటి ఆడపడుచు తొడబుట్టిన సోదరిమణులు రాఖీ కట్టి, హారతి ఇచ్చి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. పిట్ల పోచయ్య ముదిరాజ్ నివాసంలో నిర్వహించిన రాఖీ వేడుకలకు హాజరైన పిట్ల పోచయ్య ముదిరాజుకు మహిళా సోదరీమణులందరు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళా సోదరీమణులందరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిట్ల పోచయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఆప్యాయత, నమ్మకానికి అన్నా చెల్లెళ్ల అక్క తమ్ముడు మధ్య విడదీయరాని బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని అన్నారు. ఎన్నాళ్ళయినా, ఎన్నేండ్లయినా చెరిగిపోని బంధం అన్నా చెల్లెళ్ల అనుబంధం అనీ, అంతటి గొప్ప అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. ఒక అన్నగా ఒక తమ్ముడిగా మీకు ఎల్లపుడు అండగా ఉంటా రాఖీ కట్టిన ప్రతి సోదరీమణులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ప్రతి మహిళను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ వారిని స్వతంత్రులుగా ప్రగతి సాధించడం కోసం మహిళలు ఆర్థికంగా ఎదగడం కోసం మహిళా శక్తి పథకం తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, గ్రామస్తులు సోదరీమణులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి కై ధ్వజస్తంభ నిర్మాణానికి విరాళం

**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ ఆగష్టు 9:** నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం బి.కే తిరుమలాపురం గ్రామంలో వెలసిన ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం పూర్వం నుండి ఎంతో మంది భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్నది. పూజారులైన శివయ్య, కృష్ణయ్య, లక్ష్మయ్య ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎల్లమ్మ దేవాలయం పునర్నిర్మాణం కోసం కృషి చేస్తున్నారు. ఎల్లమ్మ దేవాలయంలో ధ్వజస్తంభం నిర్మాణం చేయుటకు దాతల నుండి విరాళాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా దాతలు సంబు వెంకటరమణ వారి సతీమణి మాజీ వైస్ ఎంపీపీ సంభు శోభ కొంత సిమెంటు విరాళంగా ఇచ్చి 5116/– రూపాయలు, జూలూరు సత్యనారాయణ 5116/– రూపాయలు విరాళంగా ఇచ్చినట్టు ఆలయ పూజారి శివయ్య తెలిపారు. పిలిస్తే పలికే ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం అభివృద్ధి కై భక్తులు స్వచ్ఛందంగా తమకు తోచిన విధంగా విరాళాలు అందజేయాలని ఆలయ పూజారి శివయ్య అన్నారు. ఇట్టి విరాళాలు ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం దగ్గర భక్తులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. దాతల సహకారంతో ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వాటర్ ట్యాంక్ కూడా ఏర్పాటు చేశామని వారు తెలిపారు.



## సోదర-సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని ప్రతిబింబించే పండుగ రక్షా బంధన్

- ( కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు వెలుతురు ఆగష్టు 09:**

రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కి నియోజకవర్గ మహిళలు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గంలోని అక్క, చెల్లెమ్మలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.








## భస్మహారతిలో భక్తులు పాల్గొనండి



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్ట్ 09 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల అత్యంత మహిమాన్వితమైన శక్తివంతమైన బ్రహ్మ సూత్రం కలిగిన ఏకైక శివలింగం శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర దేవాలయంలో శ్రావణ 3వ సోమవారం సందర్భంగా ఆగస్టు 11 సోమవారం సాయంత్రం 6 గంటలకు భస్మహారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు, బ్రహ్మశ్రీ మలమంచి గురురాజు శర్మలు శనివారం ఒక ప్రకటనలో. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైందని భస్మహారతిలో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పరమేశ్వరుని కృపాకటాక్షాలు పొందాలని కోరారు.

## శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో యజ్ఞోపవీతం



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 09 :**
నూలు పౌర్ణమి పురస్కరించుకుని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో శనివారం ఉదయం యజ్ఞోపవీత కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం నారాయణఖేడ్ వారి ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు, భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గాయత్రీ దేవి, గణపతి పూజ, శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వరుడికి మహా అభిషేకము, మహాహారతి కార్యక్రమాలు నిర్వహించి అనంతరం యజ్ఞోపవీత ధారణ చేశారు. అంతకుముందు ధ్వజారోహణకు పూలమాలలు వేసి అలంకరించి ఈమేరకు ఆచార సాంప్రదాయం ప్రకారంగా వేదమంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణంలో యజ్ఞోపవీత ధారణ మహోత్సవం చేపట్టారు. ఈ కార్యక్రమం పురోహితులు వెంకటేష్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించగా పద్మశాలి సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**మెదక్ తూప్రాన్ ( న్యూస్)ఆగస్టు 09 :-**
రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని భారసా తూప్రాన్ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి నివాసంలో నిర్వహించిన రాఖీ వేడుకలకు హాజరైన మహిళా సోదరీమణులందరు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళా సోదరీమణులందరు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆప్యాయత, నమ్మకానికి అన్నా చెల్లెళ్ల అక్క తమ్ముడు మధ్య విడదీయరాని బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని అన్నారు. ఎన్నాళ్ళయినా, ఎన్నే%శీ%డ్లయినా చెరిగిపోని బంధం అన్నా చెల్లెళ్ల అనుబంధం అనీ, అంతటి గొప్ప అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. ఒక అన్నగా ఒక తమ్ముడిగా మీకు ఎల్లపుడు అండగా ఉంటానని రాఖీ పండుగ సందర్భంగా సోదరీమణులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసారు.

# మెడికల్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా...

- వనపర్తి రాజీవ్ చౌరస్తాలో శ్రీనివాస మెడికల్ , సర్జికల్ ప్రారంభం...
- అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయన్న యాజమాన్యం...
- హోమ్ డెలివరీ సదుపాయం సైతం ఉంటుందని తెలిపిన నిర్వాహకులు...



**వనపర్తి వెలుతురు ఆగష్టు 09 2025:**

వనపర్తి పట్టణంలో రాజీవ్ చౌరస్తాలో శ్రీనివాస మెడికల్ మరియు సర్జికల్ షాప్ ను ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిర్వాహకులకు దినదినాభివృద్ధి చెందాలని నాణ్యమైన మందులు ప్రజలకు అందుబాటులో ఉంచి ఉన్నతంగా ఎదగాలని ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉంచాలని అవి దొరకటం వల్ల ప్రజలు అత్యవసర పరిస్థితిలో ఆరోగ్యం కాపాడుకునే వారవుతారని అన్నారు. ప్రారంభోత్సవం కోసం వచ్చినందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి కి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అదేవిధంగాహోమ్ డెలివరీ సదుపాయం సైతం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్దారం, కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్.యల్.యన్ రమేష్, మాజీ సర్పంచ్ మణిగిళ్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో మూడో విడత మెగా సర్జికల్ క్యాంపు

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వెలుతురు న్యూస్, అచ్చంపేట ఆగస్టు 9:**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో మూడో విడత మెగా సర్జికల్ క్యాంప్ ఏర్పాట్లపై హాస్పిటల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డాక్టర్లు పారామెడికల్ సిబ్బందితో సర్జికల్ క్యాంపుకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో నిర్వహించే మూడవ మేఘ సర్జికల్ క్యాంపుకు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన హాస్పిటల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ ప్రభు , డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్ , డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది టెక్నికల్ స్టాఫ్, నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భీమారం ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో చెట్ల బహిరంగ వేలం


**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 09**




మంచిర్యాల జిల్లా భీమారం లోని ఐటిడిఎ ఉద్యాన నర్సరీ లో ని వివిధ రకాల చెట్లను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఐటిడిఎ ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారిణి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. నర్సరీ ని బలోపేతం చేయటానికి అవసరమైన చర్యలు తీస్కుంటున్నామని దీనిలో భాగంగా మామిడి, సపోటా చెట్ల ను ఒక మీటర్ ఎత్తులో నరికి మళ్ళీ అంట్లు కట్టనున్నామని తెలిపారు. మామిడి, సపోటా చెట్ల తో పాటు వెదురు, సరుగుడు, దుర్సినం, అశోక, తుమ్మ, ఆయిల్ పామ్, వేప, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులను తీస్కొని పోవటానికి ఆగష్టు 13 నాడు భీమారం ఉద్యాన నర్సరీ లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు, వ్యాపారస్తులు, వ్యక్తులు ఆగష్టు 13 వ తేదీన వెనక్కి తిరిగి చెల్లింపని రూ. 3,000/- దారావత్తు కట్టి వేలం లో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు భీమారం ఉద్యాన నర్సరీ సాంకేతిక అధికారి బి.రాజేంద్ర ప్రసాద్ ని (97033 33111) సంప్రదించగలరాని కోరారు.

# ఐ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధికార ప్రతినిధిగా తీగల శ్రీనివాస్ రావు నియామకం.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 09**



మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఉన్నత విద్యావేత్త, సామాజిక సేవకులు, బహుజన ఉద్యమ నాయకులు, మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ అవార్డు గ్రహీత, తీగల శ్రీనివాస్ రావు ని, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్( ఐ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించి, నియామక పత్రాన్ని ఐ హెచ్ ఆర్ సి, ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, హైకోర్టు న్యాయవాది, ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు , హైదరాబాద్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శుక్రవారం



IHRC
INTERNATIONAL HUMAN RIGHTS CONFEDERATION
(STAND FOR JUSTICE)
PROF. DR. VL RAJU
Date 8-8-2025
Govt of India Regd. no. 9406/2024
Appointment order
This is to certify that Shri. T. Srinivas Rao R/o. H.No. 1-1/16-20, Rd no. 5, Laxmi Nagar Mancherial - dist Telangana. Cell no. 9849439020
you are appointed to our organisation IHRC Telangana State Spokes Person (IHRC) from 8-8-2025 To 9-8-2028
you must work for sc/st/bc/min/oc-poor, Human Rights and DR. B.R. Ambedkar political Thought and Dalit Bahujan political power (Master key)
JAI BHEEM. JAI IHRC.
yours Sincerely
8/8/2025
PROF. DR. VL RAJU
IHRC

అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. వి. ఎల్. రాజు మాట్లాడుతూ, "ఎస్సి, ఎస్ టి,బి సి, మైనారిటీలు, ఓసి లలో పేదల హక్కుల పరిరక్షణ కోసం, మానవ హక్కుల కోసం, డా. బి. ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల అమలు కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం తీగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "నా పై నమ్మకంతో రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించిన ఐ హెచ్ ఆర్ సి, అధ్యక్షులు డా. వి. ఎల్. రాజు కి ధన్యవాదాలు తెలిపారు, మానవ హక్కుల పరిరక్షణ కోసం, డా. అంబేద్కర్ ఆలోచనలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 09**



రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజుల లోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17 వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సంస్కృతిని భావితరాలకు అందిద్దాం....

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 09**

ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయని, ఎంతో గొప్పతనం కలిగిన సంస్కృతిని కాపాడి భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మంచిర్యాల పట్టణంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్, ఆదివాసి సంఘాల నాయకులకు గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.





ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. గిరిజనులకు విద్య, వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలు కల్పించి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, గిరిజన యువత పిల్లలు పాఠశాలలకు క్రమం తప్పకుండా వచ్చేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, గిరిజన మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారుల సౌకర్యం కల్పించి ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు అందరిని అలరించాయి. శనివారం రోజున రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని బాలికలు జిల్లా కలెక్టర్ కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆదివాసి సమస్యలు అలాగే ఉన్నాయి

- అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 09:**

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆదివాసి సమస్యలు అలాగే ఉన్నాయని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, మానవజాతికి మూల కారణం ఆదివాసులు అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లోని రెవెన్యూ గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివాసి సమాజానికి ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు...





# ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- ఆదివాసి నాయకుల డిమాండ్.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 09**


ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని, మంచిర్యాల జిల్లా తాండూరు మండల ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా తాండూరు మండల నర్సాపూర్ గ్రామపంచాయతీ, లచ్చు పటేల్ గూడలో( టి ఏ జి ఎస్) తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం తాండూరు మండల కన్వీనర్ ఆత్రం బాజీరావు, సిపిఎం మండల కార్యదర్శి భాగం రాజారాం, పాల్గొని జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పోరాటాల ఫలితంగా 1994 ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినంగా పాటించాలని ( యుఎన్ఓ) నిర్ణయించిందని,1995 నుండి ప్రపంచంలోని అనేక దేశాలలో ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్న, మన దేశంలో పాలకులు పట్టించుకోవడం లేదని మన దేశంలో సైతం ప్రభుత్వాలే, ఆదివాసి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. మన దేశంలో అనేక పోరాటాల ఫలితంగా అటవీ హక్కుల చట్టం, 1-/70 చట్టం, పే సా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం



ప్రకారం, ఒక ఆదివాసి తన సాగు భూమి రిజర్వ్ ఫారెస్ట్ లో ఉన్న, వైల్డ్ లైఫ్ ఫారెస్ట్ లో ఉన్న, హక్కు పత్రం ఇవ్వాలని, సాగుకు సహకరించాలని, ఆదివాసీల అభివృద్ధికి పాటుపడాలని, చట్టంలో ఉందని, ప్రస్తుతం దీనికి భంగం వాటిల్లుతుందనీ, అటవీ ఉత్పత్తులు సేకరించి ఉపాధి పొందడం కూడా ఈ చట్టంలో ఉందనీ, కానీ ఆదివాసీలకు పూర్తిస్థాయిలో ఈ చట్టాలు వర్తింప చేయడం లేదని అన్నారు. ఆదివాసి గిరిజనులను, ప్రజలను, అడవి నుంచి ఖాళీ చేయించి, కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసమే ఈ కుట్ర జరుగుతుందని ఆరోపించారు. కావున ఈ జీవో 49 ఆదివాసులకే కాదు జిల్లా ప్రజలకు జిల్లా అభివృద్ధికి నష్టం చేస్తుందని, దాన్ని రద్దు చేయాలని ఆదివాసి దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఆదివాసి గిరిజనులకు ఉన్న చట్టాలను కాపాడాలని, అటవీ హక్కుల చట్టం ప్రకారం, పోడు భూమిలో సాగులో ఉన్న గిరిజనులకు, ఇతరులకు, పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తీసుకొచ్చిన జీవో నెంబర్ 49 ని పూర్తిగా రద్దు చేయాలని, గిరిజనుల సంక్షేమానికి పాటుపడాలని, ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వాలు, గిరిజనులపై దాడులు చేస్తే భవిష్యత్తులో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు సోయం జంగు, ఆత్రం జంగు, కోట్నాక శ్యామ్ రావు, బుజ్జి రావు, ఆత్రం అనిల్ కుమార్, ఆత్రం జలపతిరావు, సోయం పార్వతి రావు, ఆత్రం భీమ్రావు, కేంద్రం కవిత, ఆత్రం జంగు భాయ్, ప్రమీల, లక్ష్మి, సోయం ఈశ్వరి, సోయం అర్జుబాయి, కురిసింగే జిందర్ సాబ్, సోయం సంతోష్, బొల్లం రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు రాఖీ కట్టిన సోదరీమణులు రేవతి, నీలిమ

**బంధాలను, బంధుత్వాలను, అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలను చాటిచెప్పే పండుగ రాఖీ పౌర్ణమి -ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 09:**

బంధాలను, బంధుత్వాలను, అన్నాచెల్లెళ్ల.. అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలను చాటిచెప్పే పండుగ రాఖీ పౌర్ణమి అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, రాఖీ పండుగ సందర్భంగా ఆదిలాబాద్లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు ఆయన సోదరీమణులతో పాటు మహిళలు రాఖీ కట్టారు. అనాదిగా వస్తున్న సంప్రదాయాలు ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## వైఎస్ సునీతారెడ్డి ఆవేదన అర్థంచేసుకోవాలి

**- ఆమెకు అంతా అండగా నిలవాల్సిందే: లోక్‌సత్తా**




**విజయనగరం,ఆగస్టు9( వెలుతురు):**
తన తండ్రి మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య జరిగి ఆరేళ్ల అయినా తమ కుటుంబానికి న్యాయం జరగలేదంటున్న వైఎస్ సునీత రెడ్డి ఆవేదనను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలి లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తన తండ్రిని హత్య చేసిన వారు.. దానికి సహకరించిన వారు.. రాజకీయాల నీడలో పబ్లిక్‌గా తిరుగుతుంటే ఎవ్వరు ఏమి చెయ్యలేని పరిస్థితి నెలకొందని ఆమె ఆందోళన చెందుతున్నారన్నారు. హైకోర్టులో 6 కేసులు, సుప్రీంకోర్టులో 6 కేసులు ఉన్నాయని,ఆమె చెబుతున్నారని ఒక ఆడపిల్ల ఆధారాలతో ఎవరు హత్య చేశారో, దానికి ఎవరు సహకరించారో,ఎవరు తమ కుటుంబాన్ని ఎలా తప్పుత్రోవ పట్టించారో వివరాలతో ప్రాణాలకు తెగించి బయట పెడుతున్నా,పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ,కేంద్ర దర్యాప్తు సంస్థలు త్వరగతిన న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరగా తగిన న్యాయం సునీత రెడ్డికి జరిగేలా చర్యలు తీసుకోవాలని భీశెట్టి కోరారు. రాజకీయాల్లో వివేకా హత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోందని,దర్యాప్తు సంస్థలు మొద్దు నిద్రలో ఉన్నట్టు- కనిపిస్తోందని భీశెట్టి ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా కుట్రలు ఛేదించడంలో విఫలం కావడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నట్టు- ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకి మంచిది కాదన్నారు.

## కోర్ట్ ఆఫ్ ఆస్తుల కింద ప్రభుత్వానికి లక్షల కోట్లు

**- మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు**



**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
కోర్ట్ ఆఫ్ వార్డ్స్ ఆస్తుల కింద రాష్ట్ర ప్రభుత్వానికి లక్షల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు తెలిపారు. గత ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య ఇతరులకు చెప్పానని.. వారు పట్టించుకోలేదని చెప్పుకొచ్చారు. ఢిల్లీ వేదికగా శనివారం మీడియాతో గోనె ప్రకాష్ రావు మాట్లాడారు. ప్రస్తుత రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కూడా చెప్పానని.. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ కోరానని.. వారిని కలిసి ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఏఐసీసీ పెద్దలకు కలిసి తన వద్ద ఉన్న వివరాలు అందిస్తానని స్పష్టం చేశారు గోనె ప్రకాష్ రావు.తెలంగాణలో 6 రాజ కుటుంబాల ఆస్తులు, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన ఆస్తులు ప్రైవేట్ వారి చేతుల్లో ఉన్నాయని గుర్తుచేశారు. బ్రిటిష్ చట్టం కాబట్టి దీనిపై ఎవరు ఏమి చేయలేకపోతున్నారని అన్నారు. ల్యాండ్ క్రూజర్ కార్లు, ఇన్నోవా కార్లపై మాత్రమే ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టి ఉందని వెల్లడించారు. రేపు ప్రతి మంత్రి హెలికాప్టర్‌లో తిరగాలని ప్లాన్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చాలని తాను చూస్తున్నానని తెలిపారు గోనె ప్రకాష్ రావు. రెండు రోజుల్లో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలుస్తానని.. ఆ ఆస్తులను కాపాడాలని కోరుతానని గోనె ప్రకాష్ రావు చెప్పారు. గతంలో ఈ విషయంపై జానారెడ్డి అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో పూర్తయిన తర్వాత కేంద్రంలో కూడా కోర్ట్ ఆఫ్ వార్డ్స్ ఆస్తుల అంశాన్ని బీజేపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పుకొచ్చారు. ఆదాయాన్ని సమకూర్చుకుంటే రెండు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజా హితం కోసం తన వంతుగా ఈ విసయంపై ప్రయత్నం చేస్తున్నానని గోనె ప్రకాష్ రావు పేర్కొన్నారు.

## రాహుల్‌గాంధీకి శరద్‌పవార్ మద్దతు



**ఢిల్లీ, ఆగస్టు 9( వెలుతురు):**
మహారాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శరద్ పవార్ తాజాగా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచారు. రాహుల్ గాంధీ ఇటీవల ఓ ప్రెజెంటేషన్ ద్వారా ఓట్ల దొంగతనం, ఫేక్ ఓటర్ల లిస్ట్ గురించి ప్రస్తావించారు. దీనిపై శరద్ పవార్ తనదైన శైలిలో స్పందించారు. ఈ విషయాన్ని భారత ఎన్నికల కమిషన్ సమగ్రంగా పరిశీలించాలని, ఇది చిన్న విషయం కాదన్నారు. వాటిలో కర్ణాటక, మహారాష్ట్రలలో ఎన్నికలు లేకపోయినా, దేశవ్యాప్తంగా పద్ధతిగా జరిగే ఎన్నికల మీద ఇలాంటి అంశాలు ప్రభావం చూపుతాయని ఆయన హెచ్చరించారు. రాహుల్ గాంధీ ఈ విషయాలను ప్రస్తావించే ముందు స్పష్టమైన అధ్యయనం చేశారని పవార్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాపై తిరిగి 25% నుంచి 50% వరకు దిగుమతి సుంకాలు పెంచే ప్రతిపాదన చేయడం పట్ల శరద్ పవార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్‌పై ఒత్తిడి తేవాలనే ప్రయత్నం అని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ విధానాల్లో మన దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఆయన స్వరం పెంచారు. పాకిస్తాన్ శత్రువులా మారింది, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకతో సంబంధాలు అంత మంచిగా లేవన్నారు. మనం ఈ సంబంధాలను మెరుగుపరచుకోవాలన్నారు. ప్రధాని మోదీ ఈ విషయాలను పట్టించుకోవాలని పవార్ హితవు పలికారు. అజిత్ పవార్‌తో శరద్ పవార్ కలిసి కనిపించడం, ప్రత్యేకించి కుటుంబ వేడుకల్లో కలసి కనిపించడం రాజకీయంగా కొత్త చర్చకు తావిచ్చింది. ఇటీవల ముంబైలో జరిగిన యుగేంద్ర పవార్ నిశ్చితార్థ వేడుకలో శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కలిసి పాల్గొన్నారు. దీంతో శివసేన బీజేపీ కూటమికి శరద్ పవార్ మద్దతు ఇవ్వబోతున్నారా? అనే చర్చ మొదలైంది. కానీ శరద్ పవార్ తన పాత ధోరణి గురించి స్పష్టం చేశారు. బీజేపీకి ఎప్పటికీ మద్దతు ఇవ్వనని, రాజకీయాల్లో తన సిద్ధాంతాలకే కట్టుబడి ఉంటానని మరోసారి గుర్తు చేశారు.

## భారత్‌పై ద్వేషంతో ఆ దేశం 400 కోట్లు నష్టపోయింది



**ఢిల్లీ, ఆగస్టు 9( వెలుతురు):**
పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ ఎన్నో నిర్ణయాలు తీసుకుని వాటిని అమల్లోకి తీసుకొచ్చింది. దీంతో పాకిస్థాన్ కూడా భారత్‌కు వ్యతిరేకంగా కొన్ని నిర్ణయాలు తీసుకుంది. భారత్ విమానాలకు గగనతలాన్ని మూసేయడం ఆ వ్యతిరేక నిర్ణయాల్లో ఒకటి. అయితే పాకిస్థాన్ తీసుకున్న ఆ నిర్ణయం ఆ దేశానికి తీవ్ర నష్టం కలుగజేసింది. ఈ నిర్ణయం కారణంగా పాకిస్థాన్ రెండు నెలల్లోనే దాదాపు రూ.400 కోట్లు కోల్పోయింది. భారత్ నుంచి వచ్చే విమానాలను ఏప్రిల్ 24వ తేదీ నుంచి పాకిస్థాన్ తన గగనతలంలోకి అనుమతించడం లేదు. ఈ నిషేధం ఇప్పటికీ కొనసాగుతోంది. నిజానికి భారత్ నుంచి వెళ్లే అంతర్జాతీయ విమానాలు చాలా వరకు పాకిస్థాన్ గగనతలాన్ని వాడుకుంటాయి. పాక్ గగనతలం మీదుగా రోజుకు 100 నుంచి 150 భారతీయ విమానాలు ప్రయాణిస్తుంటాయి. ఇలా గగనతలాన్ని వాడుకున్నందుకు ఓవర్ ఫ్లైయింగ్ ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క బోయింగ్ విమానం పాక్ గగనతలం మీదుగా ప్రయాణిస్తే దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పాకిస్థాన్ గగనతలం మూసేయడంతో భారత్ విమానాలు వేరే మార్గాల్లో ప్రయాణిస్తున్నాయి. దీంతో ఆ ఓవర్ ఫ్లైయింగ్ ఛార్జీలను పాకిస్థాన్ కోల్పోయింది. ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్యలో పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.410 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది. ఈ ఆంక్షల వల్ల పాకిస్థాన్ ఏడాదికి వేల కోట్ల రూపాయలను కోల్పోతుందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.

## తమ్ముడు బాలకృష్ణకు పురందేశ్వరి రాఖీ

**- అక్క ఆశీర్వాదం తీసుకున్న బాలయ్య**




**హైదరాబాద్,ఆగస్ట్9( వెలుతురు):**
రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని నందమూరి బాలకృష్ణకు తన సోదరి దగ్గుబాటి పురందేశ్వరి రాఖీ కట్టింది. ఆ తర్వాత ఇరువురు ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకున్నారు. ఆ తర్వాత బాలకృష్ణ తన సోదరి పురందేశ్వరి కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను దగ్గుబాటి పురందేశ్వరి సోషల్ మీడియా వేడుకగా పంచుకున్నారు. దీంతో ఈ వీడియో వైరల్ అవుతోంది. దగ్గుబాటి పురందేశ్వరి వీడియోని షేర్ చేస్తూ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. తన సందేశాన్ని తెలిపింది. ఈ సందేశంలో..ఈ రోజు రక్షాబంధన్, నా హృదయానికి అత్యంత దగ్గరగా ఉన్న ప్రత్యేక రోజు. నా తమ్ముడి చేతికి రాఖీ కట్టి.. అతని ఆరోగ్యం, ఆనందం, ప్రతి కల నిజం కావాలని హృదయపూర్వకంగా ప్రార్థించాను. ఈ పవిత్ర క్షణం నా మనసును సంతోషం, ప్రేమతో నింపిందని పేర్కొన్నారు. అలాగే ప్రియమైన సోదరులారా, మీరు నా జీవితంలో ప్రతి సమయంలో నా కవచంలా, నా నమ్మకమైన తోడుగా ఇంకా నా ప్రాణ స్నేహితులుగా ఉన్నారని అన్నారు. మీ అందరికీ మంచి ఆరోగ్యం, మీ కలలను నెరవేర్చడానికి శక్తి, మీరు వేసే ప్రతి అడుగులో విజయం లభించాలని కోరుకుంటు-న్నానని రాసుకొచ్చారు. మనం పంచుకున్న ప్రతి జ్ఞాపకం నాకు అమూల్యం. నవ్వు, ప్రేమ, ఆనందంతో నిండిన భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. అలాగే ఈ రోజు రక్షాబంధన్‌ను జరుపుకుంటు-న్న ప్రతి సోదర సోదరీలకు, గడిచే ప్రతి రోజుతో మీ బంధం మరింత బలపడాలని ఆశిస్తున్నాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక ప్రార్థనలు, ప్రేమ.. రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## 334 రాజకీయ పార్టీల గుర్తింపు రద్దు

**- బీహార్ ఓట్ల రివిజన్‌నుసమర్థించుకున్న ఇసి**




**న్యూఢిల్లీ,ఆగస్ట్9( వెలుతురు):**
దేశంలో రాజకీయ పార్టీల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలను జాబితా నుంచి తొలగించింది. నిబంధనల ప్రకారం.. ఈసీ వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికలోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ బరిలోకి దిగకపోవడంతో వాటిపై ఈసీ వేటు-వేసింది.దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు- ఎన్నికల సంఘం తెలిపింది. పేరుకు పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి భౌతికంగా ఎలాంటి కార్యాలయాలు అందుబాటులో లేవని వెల్లడించింది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపుపొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అయి ఉన్నాయి. తాజా చర్యతో ఆ సంఖ్య 2,520కి తగ్గింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతున్నాయి. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ఇదిలావుంటే బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారి పార్టీకి మద్దతుగా ఎన్నికల సంఘం వ్యవహరిస్తోందని.. 65 లక్షల ఓట్లను తొలగించిందంటూ విపక్ష పార్టీలు ఆరోపించాయి. పార్లమెంట్ వేదికగా ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేపట్టాయి. అంతేకాకుండా ఇటీవల ఢిల్లీ వేదికగా రాహుల్‌గాంధీ ప్రత్యేక విందు ఏర్పాటు చేసి ఓట్ల కుట్రపై ప్రెజెంటేషన్స్ ఇచ్చారు. తాజాగా ఇదే అంశంపై ఎన్నికల సంఘం స్పందించింది. బీహార్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై రాజకీయ పార్టీలు ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులు గానీ అభ్యంతరాలు సమర్పించలేదని వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రకటించిన దగ్గర ఇప్పటి వరకు ఎవరూ స్పందించలేదని పేర్కొంది. జూలై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీహార్‌లో జరుగుతున్న ఓట్ల ప్రత్యేక సర్వేపైనే సభలో ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం వాయిదాల పర్వం కొనసాగుతోంది. అయితే ఈ ఆరోపణలను ఈసీ ఖండించింది. అనర్హులైన ఓటర్ల పేర్లనే తొలగిస్తున్నట్లు- తెలిపింది.

## ఢిల్లీలో కుండపోత వర్షాలు

**- గోడకూలిన ఘటనలో ఏడురుగు మృతి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్9( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షం కారణంగా పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. జైత్‌పూర్‌లో శనివారం ఉదయం గోడ కూలిపోవడంతో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కొంతమంది శిథిలాల కింద చిక్కుకున్నారు. గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారు. రంగంలోకి దిగిన పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలకు గోడకూలి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. హస్తినలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్టు-తెలుస్తోంది. ఢిల్లీలోని హరినగర్ లో ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ ప్రమాదంలో 8 మందిని రక్షించారు, తీవ్రంగా గాయపడ్డ నలుగురుని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భారీగా కురిసిన వర్షం కారణంగా హరి నగర్‌లోని జైత్‌పూర్ ప్రాంతంలో గోడ కూలిపోవడంతో, పాత ఆలయం పక్కనే ఉన్న జగ్గీలలో నివసిస్తున్న వాళ్లు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా జగ్గీలను ఖాళీ చేయించామని సౌత్ ఈస్ట్ అదనపు డీసీపీ ఐశ్వర్య శర్మ తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ అగ్నిమాపక బృందాలు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యను ప్రారంభించాయి. మృతులను షబీబుల్ (30), రబీబుల్ (30), అలీ (45), రుబినా (25), డాలీ (25), రుక్సానా (6) హసీనా (7) గా గుర్తించారు. ఢిల్లీలోని సివిల్ లైన్స్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయి ఇద్దరు మృతి చెందిన ఘటన జరిగిన పది రోజుల తర్వాత ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. ఢిల్లీ ఇవాళ భారీ వర్షాలతో అతలాకుతలమైంది. వర్షాల కారణంగా దేశ రాజధానిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, శనివారం ఉదయం 8.30 గంటల వరకు సప్దర్‌జంగ్‌లోని ఢిల్లీ ప్రాథమిక వాతావరణ కేంద్రంలో 78.7 మి.మీ., ప్రగతి మైదాన్‌లో 100 మి.మీ., లోధి రోడ్‌లో 80 మి.మీ., పూసాలో 69 మి.మీ., పాలంలో 31.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. అటు-, యమునా నది నీటి మట్టం కూడా ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లకు చేరుకుంది. ఓల్డ్ రైల్వే వంతెన దగ్గర ఉదయం 9 గంటలకు నీటి మట్టం 204.40 మీటర్లు ఉంది. దీంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## ఆపరేషన్ సిందూర్‌లో ఐదు జెట్లను కూల్చేశాం

**- ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్**




**ఢిల్లీ, ఆగస్టు 9( వెలుతురు):**
ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను కూల్చేశామని ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సాయంతో ఐదు పాకిస్తాన్ జెట్లను పేల్చిపడేశాము. ఐదు జెట్లను మాత్రమే కాకుండా.. ఓ భారీ 'ఎయిర్‌బర్నీ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్'ను కూడా కూల్చేశాము. రెండు వైమానిక స్థావరాలు ధ్వంసం చేశాం. మే 9, 10 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. మే 9వ తేదీ రాత్రి ఎక్కువగా పాక్ ఉగ్ర శిబిరాలపై దాడులు చేశాం. డ్రోన్, ఎస్ 400 గగనతల రక్షణ వ్యవస్థ బాగా పనిచేసింది. వారి యుద్ధ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నాం. వాటిని ఎంతో సమర్థవంతంగా కూల్చిపడేశాం. ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు స్పష్టమైన సందేశమిచ్చాం' అని ఆయన అన్నారు. కాగా, ఏప్రిల్ 22వ తేదీన జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపారు. 26 మందిని బలి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు చేసింది. దీంతో 100 మంది ఉగ్రవాదులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఉగ్రవాదులు పెద్ద సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకోవటంతో పాక్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి దిగింది. యుద్ధంలో భారీ ఎత్తున నష్టపోయింది. చివరకు తోకముడిచింది.

## శ్రీవారి ఆలయంలో వైభవంగా ఉపాకర్మ సేవ



**తిరుమల,ఆగస్ట్9( వెలుతురు):**
తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి నిత్యం ఏదోఒకటి కైంకర్యం జరుగుతుంది. శనివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రీవారి ఆలయంలో స్వామి వారికి ఉపాకర్మ సేవ వైభవంగా జరిగింది. ఉదయం 6 గంటలకు స్వామివారికి శ్రీ భూవరహస్వామివారి ఆలయంలో సంప్రదాయంగా యజ్ఞోపవీతాన్ని మార్చారు. శ్రీకృష్ణస్వామి వారిని.. శ్రీ భూవరహస్వామివారి ఆలయానికి ఊరేగింపు గా తీసుకొచ్చి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్చక స్వాముల వారు కలియుగ దేవుడు..తిరుమల శ్రీవెంటేశ్వరస్వామికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజ్ఞోపవీ తాన్ని సమర్పించి .. హారతి ఇచ్చి.. ఆస్థానం నిర్వహించి మరల ఊరేగింపుగా గోవింద నామ స్మరణతో శ్రీ కృష్ణ స్వామి వారిని తిరిగి ఆలయానికి చేరుకుంటూ .. భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పారుపత్తేదార్ హిమంతగిరి, అర్చకులు, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులకు రాఖీ కట్టిన హోంమంత్రి అనిత



**విశాఖపట్టణం,ఆగస్ట్9( వెలుతురు):**
రక్షాబంధన్ పండుగ సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు హోం మంత్రి అనిత రాఖీ కట్టారు. విశాఖ ఎంవీపీ కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ వరకు మంత్రి అనిత ఆటోలో ప్రయాణించారు. ఆటోడ్రైవర్ గిరీష్ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు కూడా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కానిస్టేబుల్ కొర్లయ్యను పరామర్శించి రాఖీ కట్టారు. ఆయనకు ధైర్యం చెప్పిన మంత్రి.. సహాయం అందిస్తామని భరోసానిచ్చారు.

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## కాంతార టీమ్‌ను వెంటాడుతున్న విషాదాలు

రిషబ్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న 'కాంతార చాప్టర్?1' సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటినుంచే టీమ్‌ను అనేక ప్రమాదాలు, విషాద సంఘటనలు కలవరపెడుతున్నాయి. తాజాగా, ప్రముఖ కన్నడ నటుడు టి. ప్రభాకర్ కళ్యాణి గుండెపోటుతో మరణించారు. ఉడిపిలోని హిరియడ్కలోని తన నివాసంలో ఆయన కుప్పకూలి చనిపోయారు. ఆయనకు గుండెకి సంబంధించిన చికిత్స జరిగినట్టు సమాచారం. కొద్ది రోజుల క్రితం ఆయన కళ్లు తిరిగి పడిపోవడంతో ఆసపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించారు. చికిత్స తర్వాత బాగానే ఉన్నా, హఠాత్తుగా గుండెపోటు రావడంతో కన్నుమూసారు.గత కొద్ది రోజులుగా కాంతార ఛాప్టర్ 1మూవీకి సంబంధించిన ఎవరో ఒకరు ఇలా కన్నుమూస్తుండడం ఆందోళన కలిగిస్తుంది. కాంతార చాప్టర్ 1 సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచీ వరుసగా ప్రమాదాలు, విషాద సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. గత నవంబర్‌లో జూనియర్ ఆర్టిస్టులను తీసుకెళ్తున్న వ్యాన్‌కి ప్రమాదం జరగడంతో చాలా మందికి గాయాలు అయ్యాయి.ఆ తర్వాత మళయాళీ జూనియర్ ఆర్టిస్ట్ కపిల్ (33) నదిలో మునిగి చనిపోవడం, హాస్యనటుడు రాకేష్ పూజారి (33) గుండెపోటుతో మరణించడం వంటి సంఘటనలు చిత్ర బృందాన్ని కలవరపరిచాయి. ఇటీవల కళాభవన్ నిజూ కూడా గుండెపోటుతో మరణించినట్టు శాండల్ వుడ్ వర్గాలు తెలిపాయి. మరోవైపు కర్ణాటక రాష్ట్రం శివమొగా జిల్లా మణి జలాశయంలో షూటింగ్ జరుగుతున్న సమయంలో బోటు తిరగబడి నటుడు-దర్శకుడు రిషబ్ శెట్టితో పాటు 30 మంది నీటిలో పడిపోయినట్టు ఇటీవల వార్తలు చ్చాయి. అయితే, హొంబాలే ఫిలింస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆదర్శ్ ఈ వార్తలను ఖండిస్తూ.. గాలి వాన వల్ల సెట్ కూలింది తప్ప ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు అని ఆయన తెలియజేశారు. గతంలో కూడా గాలి వాన వలన కాంతార టీమ్ వేసిన భారీ సెట్ కుప్పకూలింది. ఆ సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే మూవీ రిలీజ్‌కి దగ్గర పడుతున్న సమయంలో ఇలాంటి ఘటనలు టీమ్‌ని టెన్షన్‌కి గురి చేస్తుంది. ఈ సినిమాకోసం హీరో కమ్ డైరెక్టర్ రిషబ్ శెట్టి చాలా హార్డ్ వర్క్ చేశాడు. ప్రత్యేకమైన యుద్ధ కళను కూడా నేర్చుకున్నాడు, భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా రేంజ్ లో రూపొందుతున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 2 విడుదల చేయబోతున్నారు.




## హ్యాపీ బర్త్‌డే బావ గారూ

### మహేశ్‌కుమార్ పుట్టిన శుభాకాంక్షలు

టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు నేడు 50వ వసంతంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా విషెస్ వెల్లువెత్తుతున్నాయి. అభిమానులతో పాటు సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబుకు ఆయన మరదలు, ప్రముఖ నటి శిల్పా శిరోద్కర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. "పుట్టినరోజు శుభాకాంక్షలు బావగారు. మీ మంచితనంతో మాకు ఎప్పుడూ స్ఫూర్తినిస్తుంటారు. ప్రతి సంవత్సరం మీకు ఇలాగే మంచి జరగాలని కోరుకుంటున్నాను. లవ్ యూ అంటూ శిల్పా రాసుకొచ్చింది. దీనితో పాటు ఒక ఫోటోను జత చేసింది. ఇక శిల్పా పోస్ట్ చేసిన ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## మహేష్ అభిమానులకు కృతజ్ఞతలు

సూపర్‌స్టార్ మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆయన నటిస్తున్న ఎస్‌ఎస్‌ఎంబీ29 ప్రాజెక్ట్ నుంచి అప్‌డేట్ రాబోతున్నట్లు అందరూ ఎదురుచూసిన విషయం తెలిసిందే. అభిమానులు ఎదురుచూసినట్లే రాజమౌళి ఈ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ ఫస్ట్‌లుక్‌ని ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌ని పంచుకున్నాడు. ఈ సందర్భంగా మూవీ లవర్స్‌ని, మహేశ్ బాబు అభిమానులను ఉద్దేశించి ఒక లెటర్‌ను విడుదల చేశాడు. సినీ ప్రియులకు, మహేష్ బాబు అభిమానులకు నమస్కారం. ఎస్‌ఎస్‌ఎంబీ29 ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభించి చాలా కాలం అయ్యింది. ఈ సినిమా గురించి తెలుసుకోవాలని మీరు చూపిస్తున్న ఆసక్తికి ధన్యవాదాలు. అయితే ఈ ప్రాజెక్ట్ భారీ స్థాయిలో తెరకెక్కబోతుంది కాబట్టి.. కేవలం కొన్ని ఫోటోలు లేదా ప్రెస్ మీట్లతో దీని గురించి పూర్తి వివరాలు చెప్పడం సాధ్యం కాదు. దీన్ని భారీఎత్తున రూపొందిస్తున్నాం. నవంబర్ 2025లో మహేశ్ లుక్‌ను విడుదల చేస్తాం. గతంలో ఎప్పుడూ చూడనివిధంగా ఈ చిత్రం ఉండబోతుంది. మీ సహనానికి ధన్యవాదాలు అంటూ రాజమౌళి రాసుకోచ్చాడు.

## నితిన్ జోడికి బ్యాడ్ లుక్ బ్యూటీ

టాలీవుడ్ కుర్ర హీరో నితిన్. జయం సినిమాతో హీరోగా పరిచయమైన నితిన్ ఆతర్వాత దిల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. కానీ నితిన్ ఖాతాలో హిట్స్ మాత్రం పడలేదు. అప్పట్లో నితిన్ వరుసగా 13 ఫ్లాప్స్ అందుకున్నాడు.



రాజమౌళి దర్శకత్వంలో నితిన్ సై అనే సినిమా చేశాడు. ఈ సినిమా భారీ హిట్ అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా 13 ఫ్లాప్స్ అందుకున్నాడు. చాలా కాలం తర్వాత ఇష్క్ సినిమాతో హిట్ అందుకున్నాడు. ఇష్క్ తర్వాత, గుండె జారీ గల్లంతయ్యిందే సినిమాతో హిట్స్ అందుకున్నాడు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేశాడు. ఆ మధ్య వెంకీ కుడుముల దర్శకత్వంలో భీష్మ సినిమా చేశాడు. ఈ సినిమా హిట్ అయ్యింది. భీష్మ సినిమా హిట్ తర్వాత యధావిధిగా వరుసగా ఫ్లాప్స్ అందుకున్నాడు. రీసెంట్ డేస్ లో నితిన్ సినిమాలన్నీ ఫ్లాప్ అవుతున్నాయి. మాచర్ల నియోజకవర్గం, రాబిన్ హుడ్ ఫ్లాప్ అయ్యాయి. రీసెంట్ గా తమ్ముడు సినిమాతో మరో ఫ్లాప్ తన ఖాతాలో వేసుకున్నాడు. మంచి అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా దారుణంగా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇక ఇప్పుడు ఎల్లమ్మ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు జబర్దస్త్ వేణు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇప్పుడు మరోసారి తెలంగాణ బ్యాక్‌డ్రాప్ లో ఎల్లమ్మ అనే సినిమా చేస్తున్నాడు.

## నిహారిక ఎమోషనల్ పోస్ట్



మెగా డాటర్ నిహారిక కొణిదెలకు ఇది రాఖీ పౌర్ణమి సమ్ థింగ్ స్పెషల్. ఎందుకంటే ఆమెకు ఇది డబుల్ ట్రీట్ ను అందించిన రోజు. పెదనాన్న మెగా స్టార్ చిరంజీవి కొడుకు రామ్ చరణ్‌తోనూ, సొంత అన్న వరుణ్ తేజ్ (తోనూ నిహారిక ఫోటోలను పెడుతూ తన మనసులోని మాటలను ఎమోషనల్ గా పోస్ట్ చేసింది. ఈ రాఖీ పండగ తనకు మరింత ప్రేమను అందిస్తోందని నిహారిక పేర్కొంది. తనకు ఎల్లప్పుడు అన్నయ్య చెర్రీ, వరుణ్ ఇద్దరూ వన్ స్టాప్ సొల్యూషన్స్ అని మనసులో మాట చెప్పింది. ఆ అన్నలిద్దరికీ చెల్లిగా అనిపించుకోవడం గ్రేట్ గా ఉంటుందని నిహారిక పేర్కొంది. ఇక ఈ రక్షాబంధన్ రోజునే నిహారిక మరో గుడ్ న్యూస్ ను గుర్తు చేసుకుంది. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్ట్ 9వ తేదీనే నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా జనం ముందుకు వచ్చింది. అందరూ కొత్తవాళ్ళతో ఆమె నిర్మించిన ఈ సినిమా కమర్షియల్ గా సక్సెస్ కావడమే కాకుండా అవార్డుల పంటనూ పండించింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన గద్దర్ అవార్డులలోనూ రెండింటిని ఈ సినిమా గెలుచుకుంది. ఉత్తమ జాతీయ సమైక్యత, మత సామరస్యం, సామాజిక అభ్యున్నతి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్ళు' ఎంపికైంది. అలానే ఉత్తమ నూతన చిత్ర దర్శకుడిగా యదువంశీ గద్దర్ అవార్డు ను అందుకున్నారు. రివార్డులు, అవార్డులు తన చిత్రానికి దక్కడంతో నిహానిక వెంటనే మరో సినిమాకు శ్రీకారం చుట్టింది.



## సల్మాన్‌తో కలిసి నటిస్తే చంపేస్తాం

### : బిష్ణోయ్‌గ్యాంగ్




ప్రముఖ హిందీ హాస్య నటుడు కపిల్ శర్మ కెఫెపై దుండగులు మరోసారి కాల్పులు తెగబడిన విషయం తెలిసిందే. కెనడాలోని ఆయన నడుపుతున్న కఫ్స్ కెఫెపై గురువారం కొందరు తుపాకులతో కాల్పులు జరిపారు. కారులో వచ్చి.. కెఫెకు సమీపంగా వెళ్తూ దాడికి పాల్పడిన వీడియో నెట్టింట వైరలవుతోంది. నెల రోజుల వ్యవధిలోనే ఇది రెండో కాల్పుల ఘటన. ఇది తమ పనే అని గ్యాంగ్‌స్టర్ గోల్డీ ధిల్లాన్ ఆన్‌లైన్ పోస్ట్ ద్వారా వెల్లడించాడు. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌తో ఉన్న సాన్నిహిత్యం కారణంగానే హాస్యనటుడిని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన ఆడియో ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. లారెన్స్ బిష్ణోయ్ గ్రూప్‌నకు చెందిన హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ ఆడియోను రికార్డ్ చేశాడు. 'కపిల్ శర్మకు చెందిన రెస్టారంట్‌లో ఇటీవల, ఇప్పుడు కాల్పులు జరిగాయి. నెట్‌ఫ్లిక్స్ షోకి సల్మాన్‌ఖాన్‌ను ఆహ్వానించడమే అందుకు కారణం' అని ఆడియోలో పేర్కొన్నాడు. సల్మాన్‌ఖాన్‌తో పనిచేసే దర్శకుడు, నిర్మాత, నటులను చంపేస్తానంటూ అతడు హెచ్చరికలు చేశాడు. 'సల్మాన్‌తో కలిసి ఎవరైనా పనిచేస్తే.. అది చిన్న నటుడైనా, చిన్న దర్శకుడైనా సరే మేము ఎవరినీ వదిలిపెట్టము. చంపేస్తాం. వారిని చంపడానికి ఎంతకైనా తెగిస్తాము' అని అందులో బెదిరించాడు. జూలై నెలలో కెనడాలో కపిల్ కప్స్ కెఫెను ప్రారంభించారు. కెఫెన్ తెరిచిన కొన్నిరోజులకే సిబ్బంది లోపల ఉండగానే ఉదయం 1:50 సమయంలో పలుమార్లు కాల్పులు జరిపారు దుండగులు. కెఫె కిటికీలపై పది బుల్లెట్ రంధ్రాలు ఏర్పడ్డాయి. అయితే.. అదృష్టవశాత్తూ ఆ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు. 'ది కపిల్ శర్మ షో'తో పాపులర్ అయిన కపిల్ హీరోగాను వెండితెరపై మెరిశాడు. క్రూ, ఫిరంగీ, ట్యూబ్‌లైట్, కిస్ కిస్కో ప్యార్‌కరూన్ వంటి బాలీవుడ్ చిత్రాల్లో నటించాడీ కామెడీ కింగ్.




## చాన్సుల కోసం అందాల ఆరబోత

ఉప్పెన సినిమాతో మెగాస్టార్ మనసు దోచిన ఈ బ్యూటీ.. చిరు ఆన్ స్టేజ్ చెప్పినట్టు.. ఇండస్ట్రీలో ఎక్కడికో వెళ్లిపోతుందని అందరూ అనుకున్నారు. కానీ చివరికి ఎక్కడికీ పోకుండా సినిమా అవకాశాలే లేకుండా.. మిగిలిపోయారు. వరుస ఫ్లాప్‌లతో సతమతమవుతూ.. మేకర్స్ వైపు అవకాశం కోసం ఆశగా చూసే వరకు పరిస్థితి తెచ్చుకున్నారు. అయితే ఇలాంటి ఈ సిట్యువేషన్‌లో.. కృతి షెట్టి ఓ ఫోటో షూట్‌తో కాస్త బోల్డ్ గా కనిపించారు. తాను హద్దులు దాటేందుకు రెడీ అన్నట్టుగా మేకర్స్ కు హింట్ ఇచ్చారు. ఆ ఫోటోలతో నెట్టింట కూడా తెగ వైరల్ అవుతున్నారు. కానీ అవే ఫోటోలతో మేకర్స్ మైండ్‌లో రిజిస్టర్ అయ్యారా? లేదా అనేది ఇక్కడ పాయింట్. పాన్ ఇండియా సినిమాలు.. మార్కెట్ అంచనాలు.. ప్రేక్షకుల నాడీని పట్టుకోడాలు.. ఓ సినిమా తెరకెక్కించేందుకు.. ఆ సినిమాలో ఆర్టిస్టులను క్యాస్ట్ చేసేందుకు... ఇలాంటి అంశాలనుపట్టుకునే మేకర్స్ ఇప్పుడు ఈమె బోల్డ్ ఫోటోలను చూసి ఛాన్స్ ఇస్తారా? లేక టూ లేట్ అంటూ.. లైట్ తీసుకుంటారా? అనేది ఇక్కడ పాయింట్. అయితే మేకర్స్ పాయింట్ ఆఫ్ వ్యూను పక్కక పెడితే.. ఇప్పుడు అందాలు ఆరబోసి ఏం లాభం అనేది నెటిజన్స్ కామెంట్. ప్రస్తుతం సోషల్ మీడియా ఖాతాలలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది ఈ వయ్యారి. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ చూసి షాకవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం కృతికి తెలుగులో ఒక్క సినిమా ఛాన్స్ రావడం లేదు. కానీ తమిళం, మలయాళంలో మాత్రమే ఈ అమ్మడు అవకాశాలు అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంటుంది. మరోవైపు నెట్టింట గ్లామర్ ఫోటోలతో రచ్చ చేస్తుంది.



## మాస్ రవితేజ టీజర్ వచ్చేసింది..

మాస్ మహారాజ కథానాయకుడు రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. నేడు రాఖీ పండుగా సందర్భంగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను ఆగష్టు 11న ఉదయం 11.08 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.



## ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యం

- చంద్రబాబు ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు



**అమరావతి,ఆగస్ట్9( వెలుతురు):**
అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ సోదర సోదరీమణులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. రానున్న రోజుల్లో చేపట్టే కార్యక్రమాలపై వారితో చర్చించి నేడు నిర్ణయాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. మంత్రి లోకేశ్ గిరిజనులకు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతమన్నారు. కూటమి ప్రభుత్వంలో వారి సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.7,557 కోట్ల నిధులు విడుదల చేసినట్లు- వివరించారు. భవిష్యత్‌లోనూ వారికి అన్నివిధాలా అండగా నిలుస్తామన్నారు.

## మంత్రాలయ ఉత్సవాలకు టిటిడి పట్టు వస్త్రాలు



**మంత్రాలయం,ఆగస్టు9( వెలుతురు):**
తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన పట్టు- వస్త్రాలు ఊరేగింపుతో రాఘవేంద్రస్వామి మఠం చేరుకున్నాయి. శనివారం రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాల సందర్భంగా టిటిడి ఎఇఓ రామకృష్ణ తిరుమల తిరుపతి దేవస్థానాల నుండి శ్రీవారి వస్త్రాన్ని తీసుకువచ్చారు. శ్రీ మఠం అధికారులు,పండితుల వేద మంత్రాల మధ్య మంగళ వాయిద్యాల నడుమ ప్రధాన ఆర్చి మహాద్వారం వద్ద నుంచి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. మధ్వ కారిడార్ గుండా శ్రీ మఠానికి చేరుకున్న వారు గ్రామ దేవత శ్రీ మంచలమ్మకు చీరను అందజేసి విశేష పూజలతో సమర్పణతో మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీవారి వస్త్రాన్ని స్వామిజీకి అప్పగించారు. శ్రీ స్వామిజీ భక్తితో శ్రీ స్వామి వారి మూల బందావనం వద్ద వస్త్రాన్ని సమర్పించారు. అనంతరం టీటీడీ అధికారులు శ్రీవారీ శేషవస్త్రం, ప్రసాదాలను స్వామిజీకి సమర్పించారు. ఈ సందర్భంగా స్వామిజీ శ్రీరామకృష్ణ ను అతని కుటుంబ సభ్యులకు ఆశీర్వదించారు, వారిని శేషవస్త్రం, మెమెంటో మరియు ఫల మంత్రాక్షతలు అందజేసి సత్కరించారు.

## సేవింగ్స్ ఖాతా బ్యాలెన్స్ 50వేలు

- ఐసిఐసిఐ బ్యాంక్ నిర్ణయం

**న్యూఢిల్లీ,ఆగస్ట్9( వెలుతురు):**
ప్రైవేట్ రంగానికి చెందిన ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ ఖాతాల కనీస సగటు- బ్యాలన్స్ నిబంధనల్లో భారీ పెంపు చేస్తున్నట్లు- ప్రకటించింది. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ మార్పు మెట్రో, అర్బన్, సెమీ-అర్బన్, గ్రామీణ బ్రాంచ్‌ల ఖాతాదారులందరిపై ప్రభావం చూపనుంది. ఈ పెంపుతో దేశీయ బ్యాంకులలో అత్యధిక 'కనీస సగటు- బ్యాలన్స్' ఐసీఐసీఐ బ్యాంక్‌దే అవుతోంది. కొత్తగా సవరించిన నిబంధనల ప్రకారం.. మెట్రో, అర్బన్ ప్రాంతాల ఖాతాదారులు సగటు-న 50,000 కనీస నిల్వ ఉంచాలి. ఇది ఇంతకుముందు ఉన్న 10,000 నుంచి 50,000 కు పెరగడంతో.. ఐదు రెట్లు- పెరిగినట్టే. సెమీ-అర్బన్ బ్రాంచ్‌లలో కనీస బ్యాలెన్స్ 5,000 నుంచి 25,000కు పెరిగింది. అలాగే గ్రామీణ బ్రాంచ్‌లలో మాత్రం 2,500 నుంచి 10,000కు పెంచారు. ఇకపోతే, దేశంలోనే అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2020లోనే మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనను పూర్తిగా రద్దు చేసింది. ఇతర బ్యాంకులు సాధారణంగా 2,000 నుంచి 10,000 వరకు మాత్రమే ఉంచేలా నిబంధనలు అమలు చేస్తుంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మెట్రో, అర్బన్‌లో 10,000, సెమీ-అర్బన్‌లో 5,000, గ్రామీణ బ్రాంచ్‌లలో 2,500గా ఉంచింది. బ్యాంకులు తమ రోజువారీ కార్యకలాపాలు, పెట్టు-బడుల ఖర్చులను తీర్చుకునేందుకు మినిమమ్ బ్యాలెన్స్ నిబంధనలను అమలు చేస్తాయి. ఈ పరిమితి కంటే తక్కువ నిల్వ ఉంచిన ఖాతాదారులపై జరిమానాలు కూడా వేస్తుంటాయి. ఐసీఐసీఐ బ్యాంక్ కూడా ఆగస్టు 1 నుంచి కొత్త నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత సవరించిన ఫీజు చార్ట్ ప్రకారం జరిమానాలు విధించనుంది.

## రాహుల్ అసత్య ఆరోపణలు: అసోం సిఎం

**గువహటి,ఆగస్టు9( వెలుతురు):**



బీజేపీ గెలిచిన ప్రతిసారీ ఎన్నికల పక్రియలో తప్పులు జరిగాయని ఆరోపించడం కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి అలవా-టైపోయిందని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ మండిపడ్డారు. దేశంలో బీజేపీ, ఎన్నికల కమిషన్ కుమ్మక్కయి ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై హిమంత స్పందించారు. రాహుల్ గాంధీ ఎన్నికల్లో గెలిచినప్పుడు.. అంతా బాగానే ఉంటుందని, బీజేపీ గెలిచినప్పుడు మాత్రం తప్పు జరుగుతుందా? అని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్నాటక, తెలంగాణలో 'ఓటు- చోరీ' జరగలేదా? బీజేపీ గెలిస్తే మాత్రం 'ఓటు- చోరీ' జరుగుతుందా' అని ఆయన నిలదీశారు.

# ఆర్టీసీ నిర్వహణ నిమిత్తమే చార్జీల పెంపు

- పండుగ తర్వాత చార్జీలు యథాతథం
- ఆర్టీసీ యాజమాన్యం

**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
రాఖీ పండుగకు చార్జీలు పెంచడంపై ప్రయాణికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆర్టీసీ నిర్వహన కారణంగా కొంత చార్జీలు పెంచినట్టు తెలిపింది. పండుగ తరువాత రేట్లు యథాయథంగా ఉంటాయని వెల్లడించింది. ఈ నెల 11 వరకు స్పెషల్ బస్సుల్లో చార్జీలు పెంచినట్లు వెల్లడించింది. ఆ తర్వాత చార్జీలు సాధారణంగానే ఉంటాయని పేర్కొంది. రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపుతున్నామని, ప్రయాణికులు లేకున్నా బస్సులను వెంటనే తిరిగి తీసుకురావాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలో నిర్వహణ ఖర్చుల నిమిత్తం స్పెషల్ బస్సుల్లో మాత్రమే చార్జీలు పెంచామని వెల్లడించింది. 'సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధాలకు ప్రతికైనా రాఖీ పౌర్ణమి పర్వదిన సందర్భంగా ప్రయాణికులకు రవాణాపరమైన అసౌకర్యం కలుగకుండా టీజీఎస్‌ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. ప్రతి ఏడాది మాదిరిగానే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం రాఖీ పండుగకు నడిచే స్పెషల్ బస్సుల్లో టికెట్ ధరలను సంస్థ సవరించింది. ప్రత్యేక బస్సుల్లో మాత్రమే రూ.1.50 వరకు టికెట్ ధరలను సవరించింది. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. ఈ నెల 11వ తేదీ వరకు నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఈ సవరణ చార్జీలు వర్తిస్తాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేసింది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ.. రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఈ జీవో ప్రకారం స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరలను రాఖీ పండుగ సందర్భంగా సంస్థ సవరించింది. రాఖీ పౌర్ణమికి ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేయొద్దని ప్రజలకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం సూచిస్తోంది. ఆర్టీసీ సిబ్బంది ఎంతో అనుభవజ్ఞులని, సొంతూళ్లకు వెళ్లే వారు తమ బస్సుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరుతూ.. అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.' అని తెలిపింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో రాఖీ పండుగ ప్రయాణికుల రద్దీ నెలకొంది. సికింద్రాబాద్ జేబీఎస్, ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్ బస్టాండ్లలో బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు.

## నా వ్యాఖ్యలు వెనక్కు తీసుకోను

- ఫోన్ ట్యాపింగ్‌లో తండ్రీకొడుకుల హస్తం
- బండిసంజయ్

**కరీంనగర్,ఆగస్టు9( వెలుతురు):**
ఎప్పటికైనా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుపాలు కావల్సిందేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ నేతలందరి ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. సొంత పార్టీ నేతలపై కేసీఆర్‌కు నమ్మకం లేదన్నారు. తాను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే.. తండ్రీ కొడుకులు ఇద్దరూ జీవితాంతం జైల్లోనే ఉంటారంటూ మండిపడ్డారు. మావోయిస్టు సానుభూతిపరులమంటూ తన పేరును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పోలీసుల లిస్టులో చేర్చారని చెప్పారు. శనివారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ నేతలకు సిగ్గుంటే పార్టీ నుంచి బయటకు రావాలన్నారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ ఎందుకు జరపడం లేదు?. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఇస్తే కొల్లిక్కి వస్తుందని పేర్కొన్నారు. రాధాకిషన్ వాంగ్మూలంలో కేసీఆర్ పేరు ఉందని, కానీ విచారణ కోసం కేసీఆర్‌ను ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. నేను కూడా కుటుంబ సభ్యులపై ప్రమాణం



చేస్తా. ఏ గుడికి రమ్మంటారో టైమ్, డేట్ చెప్పాలని సవాల్ విసిరారు. కేటీఆర్ లీగల్ నోటీసులకు నేను భయపడను' అని అన్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన ఆరోపణలను కేటీఆర్ ఖండించారు. తాజాగా, బండి సంజయ్‌కి లీగల్ నోటీసు పంపించారు. రాబోయే 48 గంటల్లో తనపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రికి కనీస సాధారణ జ్ఞానం కూడా లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ నిర్లక్ష్యపు ప్రకటనలు హద్దులు దాటాయన్నారు.

## బహుశా రాజకీయాలకు శాశ్వతంగా దూరంగా ఉంటా

- మల్లారెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు9 (వెలుతురు):**
బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మల్లారెడ్డి తన రాజకీయ జీవితంపై సంచలన కామెంట్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. తాను రాజకీయంగా బీజేపీ వైపా, తెలుగుదేశం వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని... తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని క్లారిటీ ఇచ్చారు మల్లారెడ్డి. తాను ఇప్పుడు ఏ వైపునకు చూసేటట్లుగా కూడా లేనని స్పష్టం చేశారు. తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యానని ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. ప్రజలకు సేవ చేసి మంచి కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని మల్లారెడ్డి పేర్కొన్నారు.

## యాంటీ ర్యాగింగ్ వీక్ పెట్టాల్సిందే

- మెడికల్ కళాశాలలకు ఎన్ఎంసీ ఆదేశాలు

**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
దేశ వ్యాప్తంగా ఉన్న మెడికల్ కాలేజీల్లో ఆగస్టు 12 నుంచి ఆగస్టు 18 వరకు యాంటీ ర్యాగింగ్ వీక్‌ను పాటించాలని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తన పరిధిలోని అన్ని మెడికల్ కాలేజీలను కోరుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఆగస్టు 12వ తేదీని యాంటీ ర్యాగింగ్ డేగా అన్ని మెడికల్ కాలేజీల్లో సెలబ్రేట్ చేసుకోవాలని పేర్కొంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. యూజీసీ నిర్దేశించిన యాంటీ-ర్యాగింగ్ ఫ్రేమ్‌వర్క్ అమలులో భాగంగా దీనిని పాటించాలని తన నోటీసులో పేర్కొంది. ఈ నిబంధనలు తప్పనిసరని స్పష్టం చేసింది. అన్ని ఉన్నత విద్యా సంస్థలు ఈ నిబంధనలలో పేర్కొన్న పర్యవేక్షణ విధానాలుతో సహా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కూడా పేర్కొంది. యాంటీ-ర్యాగింగ్ వీక్ సందర్భంగా మెడికల్ కాలేజీల్లో పలు కార్యకలాపాలను నిర్వహించాలని యూజీసీ వివరించింది. ఈ సందర్భంగా యాంటీ-ర్యాగింగ్ వీక్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు, నినాదాలు రాయడం, వ్యాస రచన, పోస్టర్ తయారీ, ఫోటోగ్రఫీ పోటీలు, వీధి నాటకాలు, యాంటీ-ర్యాగింగ్ ఇతివృత్తాలపై డిబేట్స్ వంటి కార్యకలాపాలతో విద్యార్థులకు పోటీలు నిర్వహించాలని సూచించింది. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేసి, వారిని భాగస్వాములను చేయాలని తెలిపింది. డిజిటల్ పోస్టర్లు, షార్ట్ వీడియోలు, యాంటీ-ర్యాగింగ్




సందేశాలను హైలైట్ చేసే రీల్స్‌పై దృష్టి సారించేలా నేషనల్ కాంటెస్ట్ 2025 ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందులో విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి కాలేజీలు, యూనివర్సిటీలు కృషి చేయాలని యూజీసీ ఆదేశించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు యాంటీ-ర్యాగింగ్ పోర్టల్ అందుబాటులో ఉన్నాయి. విద్యా సంస్థలు డిజిటల్ ప్రచారం కూడా చేయవచ్చు. ర్యాగింగ్ వ్యతిరేక సందేశాలను ప్రోత్సహించే సంస్థల నుంచి వీడియో సందేశాలను వినియోగించవచ్చని వివరించింది. వర్క్‌షాప్‌లు, సెమినార్లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, సెల్ఫీ కార్నర్‌ల వంటి సృజనాత్మక మార్గాలు వంటి అవగాహన కార్యకలాపాలను క్యాంపస్‌లో ఏర్పాటు చేయాలని సూచించింది. ఆఫ్‌లైన్ కార్యకలాపాలతో పాటు విద్యార్థులు, అధ్యాపకుల కోసం విద్యా సంస్థలు యాంటీ-ర్యాగింగ్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న షార్ట్ మువీలు, అవగాహన వీడియోలను ప్రదర్శించాలని సంస్థలకు సూచించింది.

## గోవాలో తెలుగు జంటపై దాడి

**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
గోవాలో మరో దారుణం చోటుచేసుకుంది.. గోవా విహార యాత్రలో ఉన్న హైదరాబాద్‌కు చెందిన ఓ జంటపై పనాజీ బస్‌స్టాండ్ వద్ద దాడి జరిగింది. బైక్ అద్దె విషయంలో జరిగిన చిన్నపాటి వివాదం ఘర్షణకు దారి తీసింది. వరుసగా సెలవులు రావడంతో.. హైదరాబాద్ కు చెందిన ఈ జంట గోవాలో గడిపేందుకు వెళ్లారు. అక్కడ ప్రయాణానికి బైక్ అద్దెకు తీసుకున్నారు. ఒప్పందం ప్రకారం.. బైక్‌ను సమయానికి తిరిగి అప్పగించినప్పటికీ.. బైక్ అద్దెకు ఇచ్చినవాళ్లు అదనంగా రూ.200 చెల్లించాలంటూ డిమాండ్ చేశారు. దీంతో ఎందుకు చెల్లించాలంటూ వారు.. బైక్ అద్దెకు ఇచ్చిన వారిని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇరువురు మధ్య వాగ్వాదం తలెత్తింది.. ఈ క్రమంలో పనాజీ బస్‌స్టాండ్ సమీపంలో ఉన్న కొంతమంది బైక్ అద్దెకు ఇచ్చే వ్యక్తులు గుంపుగా వచ్చి జంటపై దాడికి పాల్పడ్డారు. దాడిలో హైదరాబాద్ వ్యక్తి తలకు గాయాలపాలయ్యారు. గర్భిణి అయిన మహిళకు ముఖం తీవ్రంగా ఉబ్బిపోయింది. గాయాలైన జంటను వెంటనే గోవా మెడికల్ కాలేజ్‌కి తరలించారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి ఘటనలు గోవాలో పర్యాటకుల భద్రతపై ప్రశ్నలు రేపుతున్నాయి. పోలీసులు పూర్తి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుల కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో కూడా గోవాలో జరిగిన గొడవలో ఏపీకి చెందిన ఓ యువకుడు మరణించిన విషయం తెలిసిందే.. ఇలాంటి ఘటనల నేపథ్యంలో గోవాకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండటం మంచిదని పోలీసులు చెబుతున్నారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

- ఆర్టీసీలో నోటిఫికేషన్

**హైదరాబాద్,ఆగస్టు9( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐటీఐ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు టీజీఎస్‌ఆర్‌టీసీ అధికారిక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. హైదరాబాద్ శివారులోని హకీంపేట్‌లో ఐటీఐ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఎనిమిది, పదో తరగతి విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కాలేజీలో మోటార్ వెహికల్ మెకానిక్, మెకానిక్ డీజిల్, వెల్డర్, పెయింటర్ ట్రేడ్‌లలో కోర్సులు అందిస్తున్నట్లు తన ప్రకటనలో పేర్కొంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 28వ తేదీలోగా అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించింది. ఐటీఐ కోర్సుల్లో చేరాలనుకొనే విద్యార్థులు మరింత సమాచారం కోసం 9100664452, 6302649844, 040-69400000 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఈ మేరకు టీజీఎస్‌ఆర్టీసీ సూచనలు చేసింది. మెకానిక్ డీజిల్, వెల్డర్ కోర్సులు ఏడాది వ్యవధిలో పూర్తయ్యే కోర్సులు. ఇక మెకానిక్ (మోటర్ వెహికల్), పెయింట్ కోర్సులు రెండేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. వెల్డర్, పెయింటర్ కోర్సులకు ఎనిమిదో తరగతి విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కోర్సులకు ఏడాదికి రూ.16,500 చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సు పరీక్షల ఫలితాలు మరో రెండు రోజుల్లో విడుదల కానున్నాయి. తొలుత ల్యాబ్ టెక్నీషియన్



పోస్టుల ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల చేయనున్నారు. అనంతరం 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీ చేస్తారు. అలాగే స్టాఫ్ నర్సు పోస్టుల మెరిట్ జాబితా కూడా విడుదల చేసి, 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసేందుకు వైద్య నియామక బోర్డు ఏర్పాట్లు చేస్తుంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com